
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03
BHAVANI
BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)
మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం
చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...
Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 58 | ది. 2-6-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 58 | Date : 2-6-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# సంక్షేమంలో ప్రజా ప్రభుత్వానికి సాటి లేదు

- కూటమి వచ్చినప్పటి నుంచి రూ.65,887 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ
- పీఎం సేతు ద్వారా ఏపీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- విశాఖ రైల్వే జోన్ తో రాష్ట్ర ప్రజల కల సాకారం
- తుని పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు





**తుని, జూన్ 1 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా వైసీపీ కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. ఈ అంశాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనల్ని ప్రస్తావిస్తూ వైసీపీ నేతల డ్రామాలను ఎండగట్టారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా వేదిక సభకు హాజరై ప్రసంగించిన సీఎం వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందు ఉంచారు. ఆ పార్టీ నేతలు ఫ్రస్టేషన్ తో ప్రతీ అంశాన్నీ వివాదం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నాం. వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని హత్యచేసి తొలుత గుండెపోటు అన్నారు. గొడ్డలితో నరికి చంపి డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అని మోసం చేసి కోడికత్తి, గులకరాయి నాటకాలు వేశారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్ని ప్రజలు తెలుసుకోవాలి. పాలన వైకుంఠపాళి కాకూడదన్నదే మా విజ్ఞప్తి. గత పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే 241 కోర్టు కేసులు పరిష్కరించాకే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఎగ్గొట్టారు. మేం వచ్చాకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అత్యంత పటిష్టంగా టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాం. కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియ జరిగింది. 40 వేల ప్రశ్నలు, 25 రకాల ప్రశ్నాపత్రాలతో ఎక్కడా అక్రమాలు జరగకుండా భర్తీ ప్రక్రియ నిర్వహించాం. ఫ్రస్టేషన్ లో ఉన్న వైసీపీ దీనిని కూడా వివాదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని ఆలోచన చేసింది. సమాజంలో అశాంతిని రేపాలని ప్రయత్నాలు జరిగాయి. జాగ్రత్తగా ఉండబట్టే గట్టిగా సమాధానం ఇవ్వగలిగాం. పరామర్శలకు వెళ్తూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లోకి విసిరేసి పోయారు. కడపకు చెందిన ఓ పాస్టర్ ను పంపి హత్యాయత్నం అంటూ డ్రామాలు ఆడారు. దానిని మా పార్టీ పై నెట్టేందుకు ప్రయత్నించారు. పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి మోటారు సైకిల్ నడుపుతూ ప్రమాదంలో చనిపోతే దానిని కూడా మాకు అంటగట్టాలని ప్రయత్నాలు జరిగాయి. సీసీ కెమెరాల సాయంతో ఈ కుట్రలను బట్టబయలు చేయగలిగాం. తిరుమలలోని కౌస్తుభం గెస్ట్ హౌస్ దగ్గర సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లను పారేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నం చేశారు. సాక్షాత్తూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని అప్రతిష్ట పాల్జేసేందుకు ప్రయత్నం చేసిన వారిని ఏమనాలి. వారిది వేరే మతం కావొచ్చు. దానికి మేం తప్పు పట్టటం లేదు. కానీ కుట్రలతో హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్రం చేసే కుట్రలు సరికాదని హెచ్చరిస్తున్నాను. కడపలో పెద్ద దస్తగిరిని వైసీపీ వారే ఆస్తుల వివాదంలో హత్యచేసి టీడీపీ వారిపై నెట్టేందుకు ప్రయత్నం చేశారు. నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే. వైసీపీ వాళ్లే ధ్వంసం చేశారు కాబట్టే సాక్షి పత్రికలో ఆ వార్తే రాయలేదు. కాకినాడలోనే వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. కానీ వైసీపీ ఆ ఎమ్మెల్సీకి సన్మానాలు చేసింది. రాజకీయ పార్టీగా ఈ తప్పిదాలు సరిచేసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారు. కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నవారి ఆటలు సాగనీయం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**రెండేళ్ల క్రితం విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి..** "విధ్వంసం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా జూన్ 4 తేదీ చరిత్రలో నిలిచిపోతుంది.

## 24 రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల.. 18న పోలింగ్



**న్యూఢిల్లీ,జూన్ 1 (వార్తాప్రభ) :** దేశంలో 24 రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో నాలుగేసి స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మూడేసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జార్ఖండ్లో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ స్థానాలన్నింటినీ భర్తీ చేసేందుకు నామినేషన్లు కోరుతూ ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 8వ తేదీ వరకూ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయాలని నోటిఫికేషన్లో పేర్కొంది. నామినేషన్ల స్క్రూటినీ జూన్ 9న చేపట్టనుంది. జూన్ 11వ తేదీ వరకూ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకునేందుకు గడువు ఇచ్చింది. జూన్ 18న 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్.. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లను లెక్కించి తుది ఫలితాలను వెల్లడించనుంది. జూన్ 20వ తేదీ నాటికి రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది. కాగా ఆంధ్రప్రదేశ్ లో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్ ల పదవీకాలం ఈ నెల 26వ తేదీనాటికి ముగియనుంది. దీంతో ఈ నాలుగు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది. వీరి స్థానాల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎవరెవరిని నిలబెడుతుందన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

# రూ,1.8.కోట్లతో గ్రామ అభివృద్ధి


- వెంటనే త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర మంత్రి వర్యులు కొలుసు పార్థసారధి



**నూజివీడు,జూన్ 1 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం పోలసానపల్లి గ్రామంలో పర్యటనలో భాగంగా గ్రామస్తులను పేరు పేరున పలకరిస్తూ సమస్యలను తెలుసుకొని తక్షణమే సమస్యల పరిష్కరించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి. గ్రామస్తులు మంత్రివర్యుల దృష్టికి, రోడ్లు, డ్రైనేజి, పింఛన్లు, విద్యుత్, మరియు, త్రాగునీటి సమ-స్యను మంత్రి దృష్టికి తీసుకొని రాగా. వెంటనే త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ కు అదేదించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి. గ్రామంలో రెండు సంవత్సరాల్లో సుమారు. రూ.1.8కోట్లతో, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రివర్యులు తెలిపారు.గ్రామమంలో గత కొన్ని సంవత్సరాల క్రితం క్వారీ పోరంభోకు స్థలంలో సుమారు,50 ఇళ్లకు పర్మిషన్ ఇవ్వగా ఇల్లు కట్టుకున్నారని,వాటికి ఇళ్ళ పట్టాలు లేవని, త్రాగునీరు లేదని మంత్రివర్యులకు తెలియజేయగా,వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి త్వరలో పట్టాలు వచ్చే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. మరియు గ్రామంలో వాటర్ ట్యాంకు, త్రాగునీటి పైప్ లైన్ పూర్తిగా పాడైందని పిర్యాదు ఇవ్వగా తక్షణమే మండల నిధులు రూ.4లక్షల మంజూరు చేసి మరమ్మత్తులు చేసి త్రాగునీరు అందించాలని ఆర్, డబ్ల్యూ, ఎస్, అధికారులు కు అదేదించారు. కొన్ని ఏరియాల్లో ఉద్యుత్ స్తంభాలు, విద్యుత్. సర్వీస్ కొత్త కండక్టర్ వేసి విద్యుత్ సనస్యను వచ్చే వారంలో పూర్తి చేయాలని ఆదేశించిన మంత్రి. చెప్పిన వెంటనే సమస్యలను పరిష్కరించిన మంత్రి కు గ్రామస్తులు తమ ఆనందాన్ని కృతజ్ఞతను తెలియజేసారు.

# 7 నుంచి రెండు వారాల పాటు యోగా కార్యక్రమాలు

- రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు
- కోటి మందిని భాగస్వాములను చేసేలా చర్యలు
- 21న అమరావతిలో కృష్ణా నది వంతెన(వెస్ట్ బైపాస్ ) పై రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- సీఎం శ్రీ చంద్రబాబు పాల్గొనే ఈ కార్యక్రమానికి 25 వేల మంది హాజరు
- ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటుకు సీఎం ఆమోదం
- త్వరలో ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి,జూన్ 1 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో 'యోగాంధ్ర-2026' పేరుతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ (శ్రీస్తుఘ టశీతీ నమ్ముశ్రీష్త్రం చూస్త్ర-అఅస్త్ర) అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా.. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది( రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు, మత్స్య కారులు, గిరిజనులు, వివిధ సాంస్కృతిక కళాకారులు, యువజన సంఘాల సభ్యులు, ఆటో లారీ అసోసియేషన్ ల సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు) పౌరులను యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. 10 లక్షల మంది నిత్య సాధకులను తయారుచేస్తామని వెల్లడించారు. గతేడాది 1.5 లక్షల మంది శిక్షకుల ద్వారా కార్యక్రమాలు జరిపామని, ఈ సంఖ్యకు అదనంగా మర్లో లక్ష మంది శిక్షకులను జత చేస్తునామని (మొత్తం 2.5 లక్షలు) తెలిపారు. ఈసారి కూడా యోగా మరియు ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో రూపొందించిన యోగా వీడియోలను ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.

**నిరంతర పర్యవేక్షణ కోసం ' వార్ రూం ' ఏర్పాటు..** యోగా దినోత్సవ వేడుకల నిర్వహణపై రాష్ట్ర సచివాయంలో మంత్రి శ్రీ సత్యకుమార్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సెక్రటరీ సౌరభ్ గౌర్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఆయుష్ డైరెక్టర్ జి.వీరపాండియన్, యోగా, ప్రకృతి వైద్య సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణరాజుతో కలిసి సోమవారం విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ యోగాసనాల ప్రాధాన్యతను తెలిపే విధంగా ప్రత్యేకంగా ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటు కోసం పంపిన ప్రతిపాదనకు సీఎం ఆమోదముద్ర వేశారని, ఇందుకు సంబంధించిన ఫైలు ఆర్థిక శాఖ పరిశీలలో ఉందని చెప్పారు. ఈ పరిషత్ ఏర్పాటకనుగుణంగా 3 ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటవుతాయని తెలిపారు. యోగాసనాల కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగేలా ఈ పరిషత్ పర్యవేక్షిస్తుందని చెప్పారు. కిందటి ఏడాది రికార్డు స్థాయిలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమాలకు రెండు గిన్నిస్ బుక్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు , ఒక స్కోచ్ అవార్డులొచ్చాయని చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యార్థులకు జరిగే బోధనలో యోగాను అంతర్భాగంగా చేర్చారని, ఉత్తర్వులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే యోగాసనాల పట్ల అవగాహన ఏర్పరచడం ద్వారా బహుళ ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే యోగాసనాల కార్యక్రమాల నిరంతర పర్యవేక్షణ, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం కోసం మంగళగిరిలోని ఎపిఐఐసిలో ప్రత్యేకంగా ' వార్ రూం ' ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను స్వీకరించిన తేళ్ల కస్తూరి



**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** ఒంగోలు జోన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న తేళ్ల కస్తూరి సోమవారం సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు స్వీకరించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అడిషనల్ డైరెక్టర్ (ఇంచార్జ్) గా విధులు నిర్వహిస్తూ, న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఏపీఐసీ) ప్రత్యేక అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన పి. కిరణ్ కుమార్ ఈ నెల 31 న పదవీ విరమణ చేసిన నేపథ్యంలో తేళ్ల కస్తూరి కి బాధ్యతలు అప్పగించారు. ఏపీఐసీ ప్రత్యేక అధికారి బాధ్యతలను ఒంగోలు జోన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు తేళ్ల కస్తూరికి అప్పగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఉత్తర్వులు జారీ చేసారు. సంచాలకులు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు తేళ్ల కస్తూరి న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం న్యూఢిల్లీలోని ఏపీఐసీ ప్రత్యేక అధికారి, ఒంగోలు జోన్-3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు తేళ్ల కస్తూరి సమాచార పౌర సంబంధాల సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

**సుదీర్ఘ సర్వీస్ ప్రస్థానం..** 21 డిసెంబర్ 2001 నాడు, ఏపీపీఎస్సీ ద్వారా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా రంగారెడ్డి జిల్లాలో నియమితులయ్యారు. తదనంతరం డిపిఆర్ఓగా హైదరాబాద్ జిల్లాలో ఆమె సేవలు అందించారు. అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రమోషన్ పొందిన తర్వాత ఉమ్మడి రాష్ట్ర పబ్లిసిటీ సెల్ లో బాధ్యతలు నిర్వహించి, ప్రథమ మహిళా సిపిఆర్ఓ టూ డిజిపిగా బాధ్యతలు చేపట్టి, సమర్థవంతంగా పనిచేశారు. అనంతరం ప్రథమ మహిళ సిపిఆర్ఓ టూ జిహెచ్ఎంసి గా సేవలందించారు. రాష్ట్ర విభజన అనంతరం తన మాతృ సంస్థ అయిన సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు కేటాయించబడి డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు. డిప్యూటీ డైరెక్టర్ గా పబ్లిసిటీ సెల్ నందు, మీడియా రిలేషన్స్ లో, అడ్మినిస్ట్రేషన్ లో తన సేవలు అందించారు. 2019 లో జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది అడ్మినిస్ట్రేషన్, మీడియా రిలేషన్స్, ప్రింట్ మీడియా అడ్వర్టైజ్మెంట్ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆర్జేడి -3 ఒంగోలుగా గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల బాధ్యతలను ఆమె నిర్వహిస్తున్నారు. తన 24 ఏళ్ల సర్వీస్ లో దాదాపు 25 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల దగ్గర పనిచేసి ఉత్తమ అధికారిగా మన్ననలు పొందారు.

## సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ గా బాధ్యతలు చేపట్టిన తేళ్ల కస్తూరి



**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ గా తేళ్ల కస్తూరి సోమవారం ఉదయం స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పూర్వపు సెక్రెటరీ మణిరామ్ రిటైర్మెంట్ కారణంగా ప్రస్తుతం జోన్ 3 జాయింట్ డైరెక్టర్ గా పనిచేస్తోన్న తేళ్ల కస్తూరి కి 'సెక్రెటరీ' గా పూర్తి అదనపు బాధ్యతలు కల్పిస్తూ సమాచార శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తరువుల ను అనుసరించి సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ గా పూర్తి అదనపు బాధ్యతలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా అకాడమీ మేనేజర్ ఎం. భాస్కర నారాయణ అకాడమీలో అమలవుతోన్న పలు కార్యక్రమాలను సెక్రెటరీ తేళ్ల కస్తూరి కి వివరించారు. ఈ సందర్భంగా పూర్వపు మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, పలువురు పాత్రికేయులు సెక్రెటరీ కస్తూరి బాయి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి తో మర్యాద పూర్వక భేటీ



**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** బాధ్యతల స్వీకరణ అనంతరం సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ తేళ్ల కస్తూరి అకాడమీ ఛైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అకాడమీ చేపట్టిన గ్రామీణ విలేఖరుల శిక్షణా తరగతులు గురించి చర్చించారు. అకాడమీ కార్యక్రమాలను విజయవంతం చేసేలా ఉద్యోగుల సమన్వయ పరిచి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మేనేజర్ శ్రీ ఎం. భాస్కర నారాయణ,డి.పి .ఓ శ్రీ ఎం. లోవరాజు, ఛైర్మన్ పి .ఎస్ శ్రీనివాస జీవన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## CHANGE OF SURNAME

I, DANDUBOINA HARI BABU, S/o. DANDUBOINA VEERAIAH (Old Name), R/o. 21/230-7, Batchu Peta, Near Police Kalyana Mandapam, Batchu Peta, Machilipatnam, Krishna District -521001, A.P., India. I have changed my name as DANDUBOYINA HARI BABU, S/o. DANDUBOYINA VEERAIAH (New Name). Hereafter my name is known as DANDUBOYINA HARI BABU, S/o. DANDUBOYINA VEERAIAH FOR ALL PURPOSES

## CHANGE OF SURNAME

I, DANDUBOINA NAGULU, W/O. DANDUBOINA HARI BABU (OLD NAME), R/O. 21/230-7, BATCHU PETA, NEAR POLICE KALYANA MANDAPAM, MACHILIPATNAM, KRISHNA DISTRICT-521001, A.P., INDIA. I HAVE CHANGED MY NAME AS DANDUBOYINA NAGULU, W/O. DANDUBOYINA HARI BABU (NEW NAME). HEREAFTER MY NAME IS KNOWN AS DANDUBOYINA NAGULU, W/O. DANDUBOYINA HARI BABU FOR ALL PURPOSES

## పి జి ఆర్ ఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆర్డీవో కుమార్




**విస్సన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆర్డిఓ కుమార్ పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, మండల వైద్యాధికారి కే శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏవో రాజ్యలక్ష్మి, ఏవో రాజ్యలక్ష్మి విద్యుత్ శాఖ ఏఈ విజయభాస్కర్,ఎంఈఓ సుధాకర్ విస్సన్నపేట ఈవో హరికృష్ణ కుమార్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేమల్లి గ్రామంలో వడదెబ్బకు గురై ఒకరు మృతి



**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో తొమ్మండ్రు రంగారావు (68) పొలానికి వెళుతుండగా వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పడిపోయారు. హాస్పిటల్ కి తరలిస్తూ ఉండగా చనిపోయారు. వారికి నలుగరు కుమార్తెలు ఉన్నారు. వారి కుటుంబాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ,తెలుగు యువత నాయకులు కలపాల సూర్యనారాయణ(పింకు), బెజవాడ శివ నాగప్రసాద్ తదితరులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

## మూత్ర పిండాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న యువతికి నిత్యావసర సరుకుల పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లో నివసిస్తున్న ఒక మహిళ మూత్ర పిండాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మేడిది సుబ్బయ్య ట్రస్ట్, రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో 5000/ రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ చేతుల మీదగా బాధిత మహిళకు అందజేశారు. శివశంకర్ మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేడిది సుబ్బయ్య ట్రస్ట్, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులను అభినందించారు.రాణా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న ఆరోగ్య, ఆర్థిక సమస్యలను గుర్తించి భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందిస్తూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ లో పించన్ల పంపిణీ కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్, జూన్ 1 (వార్తాప్రభ) :** ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గ పరిధిలోని హనుమాన్ జంక్షన్ గ్రామంలో "పేదల సేవలో" పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మొవ్వ వేణుగోపాల్, యూనిట్ ఇంచార్జి పొట్లూరి ఫణి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "బడి గంట" మరియు "గగన తారలు" పుస్తకావిష్కరణలు




**నెల్లూరు,జూన్ 1 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న విరచిత "బడి గంట" మరియు "గగన తారలు" పుస్తకావిష్కరణలు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరులో ఘనంగా జరిగాయి. ఆ అధ్యయన కేంద్రం ప్రాజెక్టుడైరక్టరు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గంగిశెట్టి శివ కుమార్, గోవిందరాజు సుభద్రా దేవి మరియు విచ్చేసిన ప్రముఖుల చేతులు మీదుగా రెండు పుస్తకాలు ఆవిష్కరింపబడం విశేషం. అనంతరం బహు గ్రంథ గద్వాల సోమన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సిబ్బంది,విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆత్కూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత

● లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్





**జి.కొండూరు,జూన్ 1 (వార్తాప్రభ) :** మండలంలోని ఆత్కూరు గ్రామంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు సోమవారం ఉదయం అందజేశారు.గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే పెన్షన్లు అందజే శారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన 23 నెలల్లో మైలవరం నియోజకవర్గంలో రూ.417.36 కోట్లు పెన్షన్లు సొమ్ము పంపిణి చేయడం జరిగిందని వెల్లడించారు.జూన్ నెలలో 42,979 మందికి రూ.18.85 కోట్ల పెన్షన్లు అందజే స్తున్నట్లు తెలిపారు.మైలవరం మండలంలో 9,370 మందికి రూ.4.06 కోట్లు, జి.కొండూరులో 8,382 మందికి రూ.3.61 కోట్లు, ఇబ్రహీంపట్నంలో 4,663 మందికి రూ.2.01 కోట్లు, రెడ్డిగూడెంలో 7,045 మందికి రూ.3.04 కోట్లు,విజయవాడ రూరల్‌లో 8,351 మందికి రూ.3.60 కోట్లు,అలాగే కొండపల్లిలో 5,168 మందికి రూ.2.29 కోట్లు పెన్షన్లు అందజేశామని తెలియజేశారు.ప్రతినెలా నియోజకవర్గంలో 42 వేల మందికి పైగా రూ.18 కోట్లకు పైగా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.15 వేలకు పెన్షన్ పెంచి ఇస్తున్నట్లు తెలిపా రు.త్వరలోనే అర్హులందరికీ నూతన పింఛన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక జేష్ఠ్యమాస పౌర్ణమి వాణీ విద్యా నికేతన్ స్కూల్ నందు సరస్వతి దేవి, మహా విష్ణువు కి ప్రత్యేక పూజ కార్యక్రమం..



**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి వాణీ విద్యా నికేతన్ స్కూల్ నందు అధిక జేష్ఠ్యమాస పౌర్ణమి పురస్కరించుకుని, చదువుల తల్లి సరస్వతీ దేవి, మహా విష్ణువుకి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కరస్పాండెంట్ నందిగం రవికుమార్ రమాసులోచన దంపతులు 2026–27విద్యాసంవత్సవరం పదోతరగతి విద్యార్థులు చేత పూజ కార్యక్రమాలు చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు అనంతరం కరస్పాండెంట్ నందిగం రవికుమార్ మాట్లాడుతూ అధిక మాసానికి అధిపతి శ్రీమహావిష్ణువు కనుక దీనిని "పురుషోత్తమ మాసం" అని పిలుస్తారని తెలిపారు. ఈ మాసంలో చేసే పూజలు, జపాలు, హోమాలు, వ్రతాలు సాధారణ రోజుల కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యఫలాన్ని వస్తోందని ప్రగాఢమైన విశ్వాసంతో పదోతరగతి విద్యార్థులు చేత పూజలు చేయించినట్లు పేర్కొన్నారు. మహా విష్ణువు, సరస్వతీ దేవి ఆశీస్సులతో విద్యార్థులు చదువుల్లో బాగా రాణించి పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరించాలని మనస్పారా కోరుకుంటున్నట్లు నందిగం రవికుమార్ స్పష్టం చేశారు.

### "నేటి కూలీ కొడుకు రేపటి కలెక్టర్ కావాలి" నినాదంతో...

## ప్రభుత్వ బడికి పోదాం.. చదువుకుందాం!

● వెనుకబడ్డ ప్రాంతాల పిల్లల చదువు కోసం.. ● స్వచ్ఛంధ చైతన్య యాత్రకు సిద్ధమైన మానవతావాదులు



**నల్లజర్ల,జూన్ 1 (వార్తాప్రభ) :** వెనుకబడిన ప్రాంతాల్లో ఇప్పటికీ పేదరికం, వలసలు, "చదువెందుకు" అనే ఆలోచన పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయి. ఈ ఆలోచనల్లో వున్న వారిని బయటకు తీసుకొచ్చి "నేటి కూలీ కొడుకు రేపటి కలెక్టర్" కావాలనే నినాదంతో మానవతావాదులు జీ.వీ.వీ.ప్రసాద్, మల్లిపూడి రాజారావు సత్ సంకల్పానికి సిద్ధమయ్యారు. వెనుకబడ్డ ప్రాంతాల్లోని పిల్లలు చదువు కోసం స్వచ్ఛంధంగా ఆయా ప్రాంతాల్లో చైతన్యయాత్ర ఆరంభించారు. రోజు కూలీకి పోయే తల్లిదండ్రులు పిల్లల్ని పొలం పనులకు, కట్టడాల నిర్మాణాలకు, పశువుల కాపరులుగా పంపిస్తున్నారని ఫలితంగా బాల కార్మిక వ్యవస్థతో పాటు పేద పిల్లలు మరింత పేదోళ్లుగానే మిగిలిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చదువును ప్రోత్సహించేలా బడికి పంపించే పిల్లల తల్లులకు 'తల్లికి వందనం' పేరుతో నగదు ప్రోత్సాహకాన్నివ్వడమే కాకుండా ఇంకా మరెన్నో వసతి సదుపాయాలు కల్పిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా వారు వివరిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత విద్యతో పాటు పుస్తకాలు, యూనిఫాం లను అందజేస్తూ, ఒకటో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే చదివిస్తోందన్నారు. అక్షరాలతో పాటు అన్నం పెడుతూ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కడుపు నిండా భోజనం పెట్టడమే కాకుండా, వారి ఆరోగ్యాన్ని సైతం పరిరక్షిస్తున్నారని చెప్పారు. అంతేనా మారుతున్న విద్యావిధానంలో భాగంగా స్మార్ట్ టీవీలు, డిజిటల్ ల్యాబ్‌లు, శిక్షణ పొందిన అత్యున్నత ప్రమాణాలు కలిగిన టీచర్లతో అత్యుత్తమ విద్యాబోధన చేస్తుండటంతో నేడు ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులు కూడా మెరిట్ లో అగ్రభాగన నిలుస్తూ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. చదువుతో పాటు సంస్కారన్ని కూడా పెంపొందించడంలో ఈ పాఠశాలలు ముందు వరుసలోనే నిలుస్తున్నాయని కొనియాడారు. ఇప్పటికైనా బడుగు జీవులారా ఒక్కసారి ఆలోచించండంటూ... బడుగు బలహీన వర్గాల పిల్లల తల్లితండ్రులను చైతన్యయాత్ర ద్వారా చైతన్యవంతం చేస్తూ, పిల్లలందరినీ స్కూళ్లకు పంపండని వేడుకుంటున్నారు. ఈ రోజు పొలానికి పంపితే 100 రూపాయలు... అదే రేపు ఆ పిల్లాడు మంచి చదువు చదివితే నెలకు వేలాది రూపాయలు సంపాదించే ఉద్యోగం తెస్తుంది. నేడు తలవంచి చదువుకుంటే రేపు తలెత్తుకుని బ్రతికేలా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పిల్లలకు, తల్లితండ్రులకు వారు ఉద్బోధ చేస్తున్నారు. చదువుల తల్లి ఒడిలోకి పేదింటి పిల్లల్ని తీసుకొచ్చేందుకు మానవతావాదులు జీ.వీ.వీ.ప్రసాద్, మల్లిపూడి రాజారావు చేస్తున్నా కృషిని అన్ని వర్గాలు అభినందిస్తున్నాయి.


## డా. మునస్వామి యాదవ్ మృతి యాదవ సమాజానికి తీరని లోటు

### –వాసుదేవా యాదవ్ సేవా సంఘం నివాళి



**తిరుపతి, జూన్ 1 (వార్తాప్రభ) :** వాసుదేవా యాదవ్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, తిరుపతి యాదవ్ భవన్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు డా. మునస్వామి యాదవ్ గారి ఆకస్మిక మరణం పట్ల వాసుదేవా యాదవ్ సేవా సంఘం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, స్విమ్స్ ఆసుపత్రిలో వేలాది మంది రోగులకు వైద్య సేవలు అందించి, అనేక మంది ప్రాణాలను కాపాడిన గొప్ప వైద్యుడిగా డా. మునస్వామి యాదవ్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రోగుల పట్ల ఆయన చూపిన ప్రేమ, సేవాభావం, అంకితభావం, మానవతా దృక్పథం ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ధైర్యం నింపుతూ, సమాజ సేవలో ముందుండే ఆయన కారు ప్రమాదంలో అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకే కాకుండా వైద్య రంగానికి, యాదవ సమాజానికి, ఆయన సేవలు పొందిన వేలాది మందికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవుల సంక్షేమం కోసం వారి కుటుంబం నిరంతరం కృషి చేసేదని, తిరుపతిలో యాదవ సమాజానికి శాశ్వత గుర్తింపుగా యాదవ్ భవన్ నిర్మించాలని సంకల్పించి, ఆ భవన నిర్మాణానికి అధ్యక్షుడిగా విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అయితే భవనం నిర్మాణం పూర్తికాకముందే ఆయన కన్నుమూయడం యావత్ యాదవ జాతిని తీవ్ర విషాదంలో ముంచిందని తెలిపారు. డా. మునస్వామి యాదవ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని వాసుదేవా యాదవ్ సేవా సంఘం సభ్యులు ప్రార్థించారు. ఈ సందర్భంగా డా. మునస్వామి యాదవ్ గారికి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలు చిరస్మరణీయమని, సమాజానికి అందించిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కాగా, డా. మునస్వామి యాదవ్ గారి అంత్యక్రియలు సోమవారం ఉదయం 9 గంటలకు చిన్న మామట్టు గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యం : యార్లగడ్డ



**గన్నవరం,జూన్ 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధిని అజెండాగా పెట్టుకుని ముందుకు సాగుతున్నానని, అలానే ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నానని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సోమవారం ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు స్థానిక నాయకులతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అవ్వాతాతలు, దివ్యాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40,521 మంది లబ్ధిదారులకు రూ.17.35 కోట్ల పెన్షన్ మొత్తాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కవరం గ్రామంలో అక్రమంగా తవ్విన చెరువులో పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. చెరువును అక్రమంగా తవ్వి చిన్నారుల మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలో గన్నవరంలో పి–4 కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీనికి అవసరమైన కంప్యూటర్లు, ఫర్నిచర్ ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. హెచ్‌సీఎల్ సంస్థ తన సిఎస్ఆర్ నిధుల నుంచి ప్రతి నెలా రూ.6 లక్షలు కేటాయిస్తున్నందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉంగుటూరు గ్రామంలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకును జల్ జీవన్ మిషన్ పథకం కింద పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉంగుటూరు మండలంలోని రోడ్డు పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు. అవసరమైతే సిఎస్ఆర్ నిధులను వినియోగించి అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈ.సత్యకుమార్, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, ఉంగుటూరు గ్రామ టిడిపి అధ్యక్షులు మారడా పాపారావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పురి సాయి కళ్యాణి, ఏ.యం.సి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, అరుమళ్ళ కృష్ణారెడ్డి, గొడ్డళ్ళ చిన్న రామారావు, గోళ్ళ రంగారావు, ఈడ్పుగంటి కృష్ణమూర్తి, అరికట్ల రవి, రాజబోయిన శివాజీ, అమర్తల సోమేశ్వరరావు, వంగా అయ్యప్పరెడ్డి, మేడేపల్లి రమ, తుమ్మల లత, యర్రగుంట్ల వినోద్, మునిపల్లి నాగరాజు, చింత చంద్రశేఖర్, మల్లాల రంగారావు, ఉయ్యూరు మురళి, తేలు సత్యనారాయణ, పోతినేని రామకృష్ణ, శ్రీను, కొండా రాంబాబు, నక్కా వెంకటేశ్వరరావు, నాగేంద్ర, చల్లగాలి సునీల్, పొట్లూరి భువనేశ్వరి, గరిమెళ్ళ వరప్రసాద్, పోతినేని బాపయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది



**నందిగామ,జూన్ 1 (వార్తాప్రభ) :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ బడుల్లో ఉచితంగా సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు, నందిగామ డివిజన్ ఉప విద్యా శాఖాధికారి యు.గుర్నాదం అన్నారు. బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా, శనగపాడు నుండి ప్రారంభమైన చైతన్య విద్యారథం, సుబ్బాయిగూడెం చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి, ఇంటింటికి ప్రచార రథం ద్వారా ఊరూరా ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ బడులే ఉత్తమం అంటూ, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ,గ్రామం మొత్తం తిరిగి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కె.వెంకయ్య, డి.రవీందర్,గ్రామ పెద్దలు వెల్డి.ప్రభాకరరావు, ఎస్.ఎమ్.సి చైర్మన్ పగడం.సుధాకర్,ఉపాధ్యాయ సిబ్బంది కిలారు.సుధారాణి, మర్రి.ప్రభాకర్,కవిత, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంతం కాదు ఇది ఆరంభం

● తిరువూరు నియోజకవర్గ వైసిపి యూత్ ఇన్చార్జ్

● దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి



**విస్సన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో యూత్ ఇంచార్జ్ దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్ నాయకత్వం జరిగిన ర్యాలీలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. మెగా డీఎస్సీ కాదు మెగా లీక్ మెగా అవినీతి జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ రాసిన విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారికి మద్దతుగా ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రజల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్, విస్సన్నపేట మండల జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ శిరసాని ప్రకాష్, జిల్లా వైసీపీ యూత్ కార్యదర్శి చింతల ప్రసాద్ రెడ్డి, పలు విభాగాల ఇన్చార్జులు వైసీపీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ఓగిరాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు బాపులపాడు మండలం తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మేడికొండ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఓగిరాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా పెన్షన్లను సకాలంలో అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మేడికొండ సూర్యప్రకాష్ పేర్కొన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గన్నవరం గ్రామం వాస్తవ్యులు జలసూత్రం శ్రీనివాసరావు మాతృ మూర్తి జలసూత్రం రాఘవమ్మ అకాల మరణం చెందగా ఆయన భౌతిక కాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో మనోధైర్యాన్ని నింపిన మాజీ ఏం.ఎల్.ఏ.డా. వల్లభనేని వంశీ

–గన్నవరం,జూన్ 1 (వార్తాప్రభ) :



# "అనురాగ్" ప్రత్యేక అవసరాల పిల్లల బడిబాట" కార్యక్రమం

**హైదరాబాద్, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రత్యేక అవసరాలు గల ప్రతి బిడ్డకు విద్య అందేలా చూడటానికి, లిఅనురాగ్ స్పెషల్ స్కూల్ ఆధ్వర్యంలో కాప్రా, నేరేడ్‌మెట్, దమ్మాయిగూడ మరియు జవహర్‌నగర్ ప్రాంతాల్లో ఒక వారం రోజుల పాటు అనగా 1 వ తేదినుండి నుండి జూన్ 7 వరకు "ప్రత్యేక అవసరాల పిల్లల బడిబాట" -- ప్రత్యేక అవకాశాల పాఠశాల యొక్కఅవగాహనా కార్యక్రమం -- నిర్వహించబడుతుందని "అనురాగ్"చైర్మన్ డా. రామ్ తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం 3 నుండి 16 సంవత్సరాల వయస్సు గల మేధో వైకల్యం, ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ, అభ్యసన వైకల్యాలు, డౌన్ సిండ్రోమ్ మరియు ఇతర అభివృద్ధి సంబంధిత సవాళ్లు ఉన్న పిల్లలను గుర్తించడం, నమోదు చేసుకోవడం మరియు వారికి సహాయ సలహాలు అందించడమన్నారు.కార్యక్రమం యొక్క ముఖ్యాంశాలు గా స్క్రీనింగ్ ఒ అసెస్‌మెంట్ -- అర్హత కలిగిన ప్రత్యేక విద్యావేత్తలు చే అసెస్‌మెంట్లు నిర్వహించబడతాయి. 2. అర్హులైన పిల్లలను పాఠశాల యొక్క సమ్మిళిత మరియు చికిత్సా విద్యా కార్యక్రమాలలో సలహాలు అందించడము జరుగును .3. తల్లిదండ్రుల కౌన్సెలింగ్ -- చికిత్సలు, ప్రభుత్వ పథకాలు మరియు పునరావాస సేవలపై తల్లిదండ్రులకు అవగాహనా ను చేయడానికి ప్రత్యేక విద్యావేత్తలు చే నిర్వహించబడును .4. అవగాహన ప్రచారం -- ప్రత్యేక విద్య పట్ల ఉన్న అపవాదును తొలగించి, సమ్మిళిత అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి సమాజంలో అవగాహన కల్పించడమని డా. రామ్ పేర్కొన్నారు.

# ఉద్యమకారులను ఆదుకోవాలి.. అవసరమైన భరోసా కల్పించాలి..

**ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుడు మహేందర్ విజ్ఞప్తి.**





**జవహర్ నగర్, జూన్ 1 (వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకొని... భరోసా కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుడు జవహర్ నగర్ నివాసి బాసి పాక మహేందర్ కోరారు. అమరుల కుటుంబాలు, ఉద్యమకారులు, నిరుద్యోగ యువత సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన 1200 మందికి పైగా అమరుల కుటుంబాలకు మరింత ఆర్థిక, సామాజిక భరోసా కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.తాను తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వ ఫైర్‌మ్యాన్ ఉద్యోగానికి ఎంపికైనప్పటికీ, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో ఆ ఉద్యోగ అవకాశాన్ని వదులుకుని ఉద్యమంలో పాల్గొన్నానని మహేందర్ తెలిపారు. అనంతరం ఉద్యోగ నియామకాలు ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో తాను సహా అనేక మంది ఉద్యమ నేపథ్యం కలిగిన యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వం యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఉద్యమకారులు అమరుల కుటుంబాల పట్ల తన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఉద్యమకారుడు బాషిపాక మహేందర్ కోరారు.

# క్వార్టర్స్ కేటాయించేలా చర్యలు తీసుకోండి

**- మైలవరం ఎమ్మెల్యే వసంతకు కాంట్రాక్టు కార్మికుల వినతి**




ఇబ్రహీంపట్నం, జూన్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి): రాష్ట్రంలోని పలు థర్మల్ పవర్ స్టేషన్లలో కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించిన విధంగానే ఎన్టీటీపీఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అధికారికంగా క్వార్టర్స్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వసంతను గొల్లపూడిలోని కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీ జెన్ కో యాజమాన్యం తమను క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే వసంతను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వసంత ప్రస్తుతం ఎన్టీటీపీఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా క్వార్టర్స్ కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి తాను లేఖ రాస్తానని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులు కొల్లి మురళి, జంపన సతీష్, ఎన్.సురేష్, జి.మహేష్, ఎం.బద్రీనాథ్, సామాజిక కార్యకర్త నల్లమోతు ప్రసన్న బోస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ స్పూఫింగ్ మాయాజాలం...!!

● అప్రమత్తతే ఆయుధం ● నకిలీ కాల్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత సందేశాలు ● ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్లు ● ఒక్క క్లిక్... జీవితాంతం నష్టం ● స్పూఫింగ్ అలర్ట్ మీ ఫోన్‌కూ రావచ్చు ఆ కాల్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆన్లైన్ స్పూఫింగ్ బారిన పడుతున్న సమాజం... అప్రమత్తతే అసలైన రక్షణ... అవును నిజమే.... కాస్త ఓపిగ్గా చదవండి.... మీ కోసమే ఈ ప్రత్యేక కథనం..... డిజిటల్ యుగంలో సాంకేతికత మన జీవితాలను సులభతరం చేసింది. బ్యాంకింగ్ నుంచి బిల్లుల చెల్లింపుల వరకు, ఉద్యోగాల కోసం దరఖాస్తుల నుంచి ప్రభుత్వ సేవల వరకు అన్నీ ఇప్పుడు చేతిలోని మొబైల్‌లోనే అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ సౌలభ్యాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు కొత్త కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. ముఖ్యంగా "ఆన్లైన్ స్పూఫింగ్" అనే మోసం ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతోంది. స్పూఫింగ్ అంటే నమ్మకమైన వ్యక్తి, సంస్థ లేదా అధికారిక వెబ్‌సైట్‌లా నటిస్తూ ప్రజలను మభ్యపెట్టడం. బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ కాల్స్ చేయడం, ప్రభుత్వ సంస్థల లోగోలు ఉపయోగించి నకిలీ వెబ్‌సైట్లు సృష్టించడం, బహుమతులు గెలిచారని లేదా ఖాతా బ్లాక్ అవుతుందని భయపెట్టి వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి పద్ధతులు ఇందుకు ఉదాహరణలు. ప్రస్తుతం మోసగాళ్లు కేవలం ఫోన్ కాల్స్‌కే పరిమితం కావడం లేదు. సోషల్ మీడియా, వాట్సాప్, ఈమెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా కూడా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల బ్యాంకు ఖాతాల్లోని సొమ్ము క్షణాల్లో మాయమవుతోంది. ముఖ్యంగా వృద్ధులు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్నవారు వీరి వలలో సులభంగా చిక్కుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలలో సైబర్ అవగాహన పెరగడం అత్యవసరం. తెలియని నంబర్ల నుంచి వచ్చిన కాల్స్‌ను నమ్మకూడదు. ఓటీపీలు, బ్యాంకు పాస్‌వర్డ్‌లు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పం చుకోవద్దు. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలి. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. ప్రభుత్వం, బ్యాంకులు, పోలీసు శాఖలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజలు స్వయంగా అప్రమత్తంగా ఉండడమే అసలైన రక్షణ. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, మన జాగ్రత్తకు ప్రత్యామ్నాయం లేదు. డిజిటల్ ప్రపంచంలో ప్రతి కాల్‌ను, ప్రతి లింక్‌ను, ప్రతి సందేశాన్ని ఒకసారి పరిశీలించి స్పందించండి. అప్రమత్తతే ఆన్లైన్ మోసాలకు చెక్ పెట్టగలిగే అత్యంత ప్రభావవంతమైన ఆయుధం.

**ఫిర్యాదు కోసం** సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు "నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్"లో ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. డబ్బు లావాదేవీల వివరాలు, స్క్రీన్‌షాట్లు, ఫోన్ నంబర్లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలి.

# రామగుండంలో కఠిన నిబంధనలు కొనసాగింపు!!

● బహిరంగ మద్యం సేవనం, డీజే, అనుమతి లేని డ్రోన్లపై ఉక్కుపాదం ● ధర్నాలు, ర్యాలీలకు ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి ● సీపీ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మరోసారి కఠిన నిబంధనలను కొనసాగించింది. మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను మరో నెల రోజుల పాటు పొడిగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటించారు. వీధులు, రహదారులపై మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలు, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నిషేధాజ్ఞలు జూన్ 1 నుంచి జూలై 1 వరకు అమల్లో ఉంటాయని, ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223తో పాటు సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు భారీ శబ్దాలతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాన్ని కొనసాగిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. విద్యార్థుల చదువులు, చిన్నారులు, వృద్ధులు, రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఏ కార్యక్రమానికైనా మైక్ సెట్ వినియోగించాలంటే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనుమతి లేకుండా డ్రోన్ల వినియోగంపైనా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో భాగంగా జూన్ 1 ఉదయం 6 గంటల నుంచి జూలై 1 ఉదయం 6 గంటల వరకు ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉంటాయని కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. బంద్‌ల పేరుతో సంస్థలు, వ్యాపార సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

# ఇంటి ముంగిట వెలిగిన ఆశల దీపాలు!!

● ఇందిరమ్మ ఇండ్లలో అడుగుపెట్టిన ఆనంద క్షణాలు ● పేద కుటుంబాల సొంతింటి కల సాకారం ● పేద కుటుంబాల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న కాంగ్రెస్ ● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 1 (వార్తాప్రభ ప్రతినిధి) పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ, ఎన్నో ఏళ్లుగా కంటున్న సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయి. రామగుండం నియోజకవర్గంలోని బసంత్ నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, గోలివాడ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో గృహ ప్రవేశాలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, లబ్ధిదారుల ఆనందాన్ని పంచుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటి గడప దాటిన కుటుంబాల ముఖాల్లో కనిపించిన సంతోషం, వారి కళ్లల్లో మెరిసిన ఆనందభాష్పాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సొంత ఇంటి భద్రత లభించడం నిజమైన సామాజిక న్యాయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజ్ ఠాకూర్, "ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. అది ఒక కుటుంబ భవిష్యత్తుకు బలమైన పునాది" అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలు శాశ్వత నివాస సౌకర్యాన్ని పొందుతున్నాయని, సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని చెప్పారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. గృహ ప్రవేశ కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త ఇళ్ల యజమానులను అభినందించారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ నెంబర్ చలకాని వెంకట్ యాదవ్ కి సన్మానం







**భువనగిరి, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఉద్యోగుల భవనంలో రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ రెండవసారి బార్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సభని ఏర్పాటు చేయడం జరిగింది. యాదవుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణుని పూజతో కార్యక్రమాన్ని మొదలుపెట్టి నూతనంగా ఎన్నుకున్న జిల్లా, మండల కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేసి వారితో ప్రమాణం చేయించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చలకాని వెంకట్ యాదవ్ ని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్ యాదవ్ యాదవ సామాజిక వర్గానికి ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి తమ వంతు కృషి చేస్తానని, జూన్ 14 వ తేదీన రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని దానికి పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ చిలకని వెంకట యాదవ్ ని ఘనంగా సన్మానించి నూతనంగా ఎన్నికైన జిల్లా, మండల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## అనుమతులు లేకుండానే 'సీబీఎస్ఈ' ప్రచారం!!

**ఒక్లే స్కూల్‌కు విద్యాశాఖ షోకాజ్ నోటీసు**
**మూడు రోజుల్లో వివరణ కోరిన ఎంఈవో**

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** అవసరమైన అనుమతులు, అఫిలియేషన్లు లేకుండానే తమ విద్యాసంస్థను "సీబీఎస్ఈ స్కూల్", "ఇంటర్నేషనల్ స్కూల్"గా ప్రచారం చేస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో గోదావరిఖనిలోని ఒక్లే స్కూల్ యాజమాన్యానికి రామగుండం మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) షోకాజ్ నోటీసు జారీ చేశారు. విద్యాశాఖ అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా పాఠశాల భవన నిర్మాణం, మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తికాకముందే ప్రవేశాలు చేపట్టడం, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలను విద్యాశాఖ తీవ్రంగా పరిగణించింది. జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అడ్మిషన్లు చేపట్టవద్దని సూచించినప్పటికీ యాజమాన్యం వాటిని ఉల్లంఘించినట్లు సమాచారం. తల్లిదండ్రులు, విద్యార్థులను తప్పుదారి పట్టించే విధంగా ప్రకటనలు నిర్వహించడం, ప్రభుత్వ నిబంధనలను పాటించకపోవడం వంటి అంశాలపై మూడు రోజులలోగా లిఖితపూర్వక వివరణ సమర్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. అంతేకాకుండా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి పాఠశాల గుర్తింపు లేదా ప్రారంభ అనుమతిని ఎందుకు రద్దు చేయకూడదో, అవసరమైతే పాఠశాల మూసివేతతో సహా తదుపరి చర్యలు ఎందుకు తీసుకోకూడదో కూడా వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

## ఫ్లై ఓవర్, నాలుగు లైన్ల రహదారి విస్తరణ బి.జె.పి. ఏం.పి.ల కృషి ఫలితమే.

**-బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి,జూన్ 1 (వార్తాప్రభ):బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా నుంచి అమీన్పూర్ బంధంకొమ్ము వరకు జాతీయ రహదారిని అనుసంధానించే ఫ్లైఓవర్,నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులను బీజేపీ నాయకులు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ,శేరిలింగంపల్లి--అమీన్పూర్ ప్రజల ఎన్నో ఏళ్ల డిమాండ్ అయిన ఈ ప్రాజెక్టు బీజేపీ ఎంపీలు రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కృషితో సాధ్యమైందన్నారు.జీహెచ్ఎంసీ అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి నిధులు మంజూరు చేయించారని తెలిపారు.ప్రస్తుతం నాలా డైవర్షన్ పనులు కొనసాగుతున్నాయని,ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు ఉపశమనం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి,సింధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు...

**గరీబోళ్ల ఇళ్లల్లో ఆనందమే... ప్రజా ప్రభుత్వం లక్ష్యం...**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.**



**జవహర్ నగర్, జూన్ 1: (వార్తా ప్రభ)** గరీబోళ్ల ఇళ్లల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ స్వర్ణయుగలంలా మారుతుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని , కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ గబ్బిలాల పేటలో నూతనంగా నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్ళను జిల్లా కార్యదర్శి కల్లేపల్లి సదానంద , ఏ ఈ శ్రీహరి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సారథ్యంలో జవహర్ నగర్ లో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళు వచ్చాయని, లబ్ధిదారులు ఇళ్ళు పూర్తయినందుకు సంతోషంగా ఉన్నారని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, నాయకులు అజయ్ కుమార్, సోమేశ్ చారి , మబ్బు అంజయ్య , శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎల్‌నినో విశ్వరూపం... వరి పంటకు ఉరి !

ఎల్‌నినో తన విశ్వరూపాన్ని ఈసారి భారత దేశంతో సహా ప్రపంచంలోకి పలు దేశాలలో చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు ఇక దేశంలో చూస్తే కనుక ఎల్‌నినో ప్రభావం వల్ల పసిఫిక్ మహా సముద్రం అసాధారణంగా వేడెక్కడం ద్వారా వాతావరణంలో కీలక మార్పులు సంభవిస్తాయి. దీని వల్ల రుతు పవన గాలులు బలహీనపడటం మొదలవుతాయి. వర్షపాతం లోటు అధికంగా ఈసారి ఉంటుంది. జూన్ లో నైరుతి ఎంట్రీ : సాధారణంగా దేశంలో నైరుతి రుతు పవనాలు మే నెలలో ప్రవేశిస్తాయి. ఈసారి మాత్రం ఆలస్యంగా జూన్ లో ఎంట్రీ ఇస్తున్నాయి. అలా జూన్ మొదటి వారంలో భారతదేశం లోకి ప్రవేశిస్తాయి. ఇవి అరేబియా సముద్ర తీరం ద్వారా మొదటగా కేరళ రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి. కేరళను తాకిన తర్వాత ఇవి క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన సుమారు అయిదారు రోజుల తరువాత నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను తాకుతాయి. అయితే ఈసారి ఎల్‌నినో తీవ్ర ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ బలంగా నైరుతి రుతుపవనాలు ఉంటే భారీగా వర్షాలు కురుస్తాయి. ఇది ఖరీఫ్ కి సరైన సీజన్. మంచి వానలతో పంటలు వేసుకుంటారు. అలా తెలుగు రాష్ట్రాలలో ఏరువాక మొదలై వ్యవసాయం పనులు స్టార్ట్ అవుతాయి. కానీ ఈసారి మాత్రం అలాంటి పరిస్థితులకు ప్రతికూలత ఎదురవుతుందని అంటున్నారు. ఇక ఈసారి చూస్తే దేశవ్యాప్తంగా అతి తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మొత్తం మీద సగటు కంటే తక్కువ వర్షపాతానికి ఎల్‌నినో ప్రభావం దారితీస్తుందని చెబుతున్నారు. దాదాపుగా 60 శాతం కంటే తక్కువ ఈసారి వర్షపాతం ఉంటుందని చెబుతున్నారు. దాంతో అనేక రాష్ట్రాలలో వర్షాభావ పరిస్థితులు దుర్భిక్షం కూడా నెలకొంటుందని అంటున్నారు. అలా దేశంలోని మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ఒడిశా వంటి హీన రాష్ట్రాలలో కరువు లాంటి తీవ్రమైన పరిస్థితులను ఎల్‌నినో ప్రేరేపిస్తుందని అంటున్నారు: ఇక భారతదేశంలో చూస్తే వ్యవసాయంలో దాదాపు 60 శాతం ఖరీఫ్ సీజన్ నైరుతి రుతుపవనాలపైననే ఆధారపడి ఉంటుంది. అయితే బలహీనమైన వర్షపాతం వల్ల ఈసారి వరి, పప్పుధాన్యాలు చెరకు పంటల దిగుబడులను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని వ్యవసాయ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇక వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం వల్ల ఆహార కొరత గ్రామీణ ఆర్థిక ఇబ్బందులు పెరగడం ఆ మీదట జాతీయ ఆహార ద్రవ్యోల్బణం అధికం కావడం వంటివి సంభవించవచ్చునని అంచనా వేస్తున్నారు. చాశ్రీంశీ =ఘుఁ – 'ఒక్క మాట చెబితే సీఎం విజయ్ ఇంటికి వచ్చి డిప్యూటీ సీఎంను చేసేవారు' వరి సాగు చేయవద్దా : ఈ నేపథ్యంలో చూస్తే వరి సాగు ఈసారికి ఏపీలో చేయవద్దు అని వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు ఇస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలలలో కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని సీఆర్ఐడీఏ శాస్త్రవేత్త అయిన కేవీ రావు చెబుతున్నారు. అందువల్ల రైతులు అంతా ముందుగా వరి పంటను వేయవద్దు అని ఆయన అప్రమత్తం చేస్తున్నారు. ఎందుకంటే జూన్ లో కొన్ని వర్షాలు నైరుతి రాకతో పడే అవకాశం ఉంది. దానిని నమ్మి వరి పంటను వేస్తే మాత్రం ఇబ్బంది పడతారని హెచ్చరిస్తున్నారు. మరో వైపు చూస్తే వరికి అధిక నీరు అవసరమయ్యే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఈసారి వర్షపాతం ఎంత ఆ విధంగా పంటకు ఎంత నీటి లభ్యత అన్నది చూసుకుని మరీ దానికి తగిన పంటలను వేయాలని ఆయన సూచిస్తున్నారు. మొత్తానికి చూస్తే కనుక ఎల్‌నినో ప్రభావం వరి పంటకు ఉరి వేసేలా ఉందని అంటున్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత




**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓ సీ ను సోమవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు,కూటమినేతలతో కలిసి అందజేశారు. 55 వ డివిజన్ వించిపేటకు చెందిన దేవకుమార్ ( 68) నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.. అతనికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ వో సి కొరకు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 90 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు..మాజీ కార్పొరేటర్లు మహ్మద్ అబ్దుల్ ఖాదర్,మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు, మరుపిళ్ల రాజేష్ , టీడీపీ నేతలు నాగోతి రామారావు, సయ్యద్ కరిముల్లా, జనసేన నేత ఏలూరు సాయి శరత్,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి , టీడీపీ మహిళా నేత బంకా నాగమణి పాల్గొన్నారు..

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం



**చేజర్ల జూన్ 01 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల పంచాయతీ లో రాష్ట్ర మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాలతో టీడీపీ సీనియర్ నేత మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రావి పెంచల రెడ్డి చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ల వీరరాఘవ రెడ్డి చేజర్ల మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమవరపు హజరత్తయ్య మండల బీసీ సెల్ నాయకులు రంపాటి ప్రసాద్ మండల ఐ టీడీపీ ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్ అహ్మద్ మరియు స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ కు ఘన సత్కారం

● ఘనంగా రాయల్ క్లబ్ విజయవాడ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




**విజయవాడ పశ్చిమ జూన్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ రాజకీయ నాయకులు, కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను ఆదివారం సాయంత్రం నగరంలోని సంయుక్త కళ్యాణ వేదికలో జరిగిన రాయల్ క్లబ్ విజయవాడ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఆకుల శ్రీనివాస్ కుమార్ సామాజిక సేవలకు గుర్తింపుగా ఆయనను మెమెంటో, శాలువాతో జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ సత్కరించడం జరిగింది. రాయల్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాపు కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా బలపడాలని సూచించారు. రాయల్ క్లబ్ అభివృద్ధికి, నూతన కార్యాలయ భవన నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అంగవైకల్యంతో పాటు ఆర్థికంగా చితికిపోయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుని లాగా నిత్య కృషితో క్రికెట్ లో ఫాస్ట్ బౌలర్ గా రాణిస్తున్న రావూరి యశ్వంత్ నాయుడుకు, రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆర్చరీ క్రీడాకారిణిగా రాణిస్తున్న బుడ్డే శశాంక్ నాగసాయి లకు సామినేని ఉదయభాను లక్ష రూపాయలు, ఆకుల శ్రీనివాస్ పదివేల రూపాయలు ప్రకటించడంతో పాటు వారిరువురినీ సత్కరించటంతో పాటు భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాయల్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా దారపురెడ్డి ఆజాద్ బాబుతో పాటు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా నూతనంగా క్లబ్ లోకి చేరిన 23 మంది అభ్యర్థులచే కూడా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ వశిష్ట (నరసాపురం) అధ్యక్షులు జక్కం బాజ్జీ, కోవిడ్ టీకా తయారీ సైంటిస్టు టీం సభ్యుడు డాక్టర్ మేకా ప్రసాద్, వెస్టిన్ హోటల్ మేనేజ్ మెంట్ కళాశాల నిర్వాహకులు డాక్టర్ కె.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఉగాది పురస్కార అవార్డు గ్రహీత అను నాయుడు శిష్య బృందం చే నిర్వహించిన సాంస్కృతిక. కార్యక్రమాలు సభికులను ఎంతగానో అలరించాయి.

## ఆత్మీయ పలకరింపు ఆర్థిక భరోసా లతో ఆనందహేళ..

● తొలిపొద్దులోనే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పంపిణీ..● జిల్లాలో 2,25,887 మంది లబ్ధిదారులకు రూ. 99 కోట్ల పంపిణీ..● సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. డా.లక్ష్మీశ.



**విజయవాడ, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సామాజిక ఆర్థిక భద్రత, జిల్లా కలెక్టర్ ఆత్మీయ పలకరింపులతో లబ్దిదారుల కళ్లలో ఆనందాన్ని నింపాయి. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి నెలా ఒకటో తేదీనే అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్దిదారుల జీవితాల్లో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయి. సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సిబ్బందితో కలసి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్–2 పరిధిలోని మారుతీనగర్ 26వ స్వర్ణ వార్డులో లబ్దిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. గుడిసేవ సుబ్బారావు, వసంతాల శ్రీనివాసరావు, బత్తుల కృష్ణారావులకు వృద్ధాప్య పెన్షన్లు, కోమటి నాగమణికి వితంతు పెన్షన్, బి. బాల మణికంఠ సాయి శ్రీనివాసుకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొంత సమయం వారితో గడిపి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మనరాష్ట్ర దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. సామాజిక భద్రతా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, డప్పుకళాకారులు మత్స్యకారులు, ట్రాన్స్‌జెండర్లతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక అండగా కల్పించడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ వేకువజామునే స్వర్ణ వార్డు సిబ్బంది లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి తలుపు తట్టి మరి పెన్షన్లు అందించడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 2,25,887 మంది లబ్దిదారులకు 99 కోట్లు 1 లక్ష 45 వేల 500 రూపాయల పెన్షన్ల రూపంలో పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పరిధిలో ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం వల్ల లబ్దిదారులు సౌకర్యవంతమైన సేవలు పొందుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేస్తున్నారని ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారుల ఇళ్ల వద్దే పెన్షన్ మొత్తాన్ని అందించినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ాార్యక్రమంలో డీఆర్‌డీఏపీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, వీఎంసి జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుకు సంతృప్తి కరమైన మరియు శాశ్వత పరిష్కారం అందించాలి

**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని అందించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే సమస్యను వారు ఎలా పరిష్కరిస్తున్నారు వంటి అంశాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాన్ని అందించాలని అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 19 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన అక్రమ నిర్మాణాలు పై 6 ఫిర్యాదులు నమోదు కాగా, రెవెన్యూ 2, ఇంజనీరింగ్ 9, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన 1, పి ఓ యుసిడి 1 పలు సమస్యలను కూడా ప్రజలు అదనపు కమిషనర్ దృష్టికి




తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ రత్న బాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ ఏజే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల పేరుతో జరుగుతున్న కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి

### - మాల ఉద్యోగుల సంఘం



**విజయవాడ, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రచారంలో ఉన్న 2024 జనాభా సర్వే గణాంకాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు తెలిపారు. ఎస్సీ జనాభాను కృత్రిమంగా తగ్గించి చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. 2011 అధికారిక జనగణన ప్రకారం గుంటూరు జిల్లా ఎస్సీ జనాభాలో ప్రముఖ స్థానం కలిగి ఉండగా, తాజా ప్రచురణల్లో ఆ జిల్లా మొదటి ఐదు స్థానాల్లో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భవిష్యత్తులో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాల సంఖ్య తగ్గించే కుట్రలకు ఈ గణాంకాలు ఉపయోగపడే అవకాశం ఉందని హెచ్చరించారు. దళితులు తమ ఓటు హక్కు, జనాభా వివరాల నమోదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గ్రామ స్థాయిలో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రకటనలో బేతాళ సుదర్శనం, నూతలపాటి జగదీష్, అంబటి అనిల్ కుమార్ పేర్కొన్నారు.


## మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే



**కోడూరు, జూన్ 1 (వార్తా ప్రభ) :**మండల పరిధిలోని మందపాకలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రి ఓపీ ఆరా తీశారు. రిజిస్టర్లు పరిశీలించారు. ఇన్–పేషెంటు వార్డులో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, వారి ఆరోగ్య పరిస్థితి పరిశీలించారు. ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు, ప్రసూతి సేవలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారిణి డాక్టర్ కే.శిరీష తెలిపారు. కుక్క కాటు, పాము కాటు ఇంజక్షన్లు, అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఒక వైద్య అధికారి పోస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎఫ్ఎన్ఓ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎం.పీ.హెచ్.ఈ.ఓ వీవీ సుబ్బారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా కామరాజ్ హరీష్ కుమార్ నియామకం

### - నియామక పత్రాన్ని అందించిన తెలంగాణ తొలి స్పీకర్



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా కామరాజ్ హరీష్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం సాయంత్రం స్థానిక తుమ్మలపల్లి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగిన ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణుల సర్వజన సభలో ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి శాసనసభ స్పీకర్,మరియు ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి,కామరాజ్ హరీష్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.?ఈ సందర్భంగా కామరాజ్ హరీష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులైన పెంట సాయి కిరణ్,కందుకూరి మోహన్ మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి,సంఘం బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని విశ్వబ్రాహ్మణులందరినీ ఏకం చేస్తూ,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఎన్డీఏ కార్యాలయంలో తొమ్మిదో రోజు ప్రజా దర్బార్ కు విశేష స్పందన



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో తొమ్మిదో రోజు కూడా నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది.. సోమవారం నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ లో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, టీడీపీ, బీజేపీ ,జనసేన నేతలతో కలిసి వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారు.. ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నారు ..

**మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం**

**టీడీపీ మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్** టీడీపీ మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి పశ్చిమ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి నిరంతరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి తెలిపారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేత బంకా నాగమణి,కూటమి నేతలు కామ దేవ రాజ్,. సయ్యద్ కరిముల్ల,నాగోతీ రామారావు , బొల్లేపల్లి కోటేశ్వరరావు, ఏలూరు సాయి శరత్, గన్నవరపు శ్రీనివాసరావు, పగడాల కృష్ణ, దేవిన హరి ప్రసాద్, బొబ్బిలి లీలా కుమార్ పాల్గొన్నారు.

## వీఎంసీ పరిధిలో ప్రతిపాదిత స్ట్రీట్ ఫుడ్ హబ్ ప్రాంతాలను పరిశీలించిన నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ ఢిల్లీ బృందం



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్స్ మిషన్ (ఎన్ యు ఎల్ ఎమ్) న్యూఢిల్లీ బృందం నగరాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రదేశాలను బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్రతో సమావేశమైన ఎన్‌యూఎల్‌ఎం బృందం, ప్రతిపాదిత ప్రాంతాల అనుకూలత, మౌలిక సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వీధి వ్యాపారుల అవసరాలు, ప్రజలకు అందుబాటు వంటి అంశాలపై చర్చించింది. నగరంలో పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు ఆకర్షణీయమైన స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల ఏర్పాటుకు అవసరమైన చర్యలపై కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, వీధి ఆహార విక్రేతలకు క్రమబద్ధమైన వ్యాపార వేదికను కల్పించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించే లక్ష్యంతో స్ట్రీట్ ఫుడ్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ హబ్‌ల ద్వారా వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగుపడటంతో పాటు నగరంలో పర్యాటక ఆకర్షణ కూడా పెరుగుతుందన్నారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఎన్‌యూఎల్‌ఎం బృందం నగరంలో చేపడుతున్న కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసి, స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల అభివృద్ధికి సంబంధించిన ఉత్తమ విధానాలు, ప్రమాణాలపై అధికారులకు సూచనలు అందించింది. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి ) ఇంచార్జ్ డాక్టర్ డి చంద్రశేఖర్, టెక్నికల్ ఎక్స్పర్ట్ సుజాత, యు సి డి సిబ్బంది , ఎన్‌యూఎల్‌ఎం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని రైతులతో కలిసి సందర్శించిన మంత్రి**

**రైతులు ఆందోళన చెందవద్దు - ప్రభుత్వం అండగా ఉంది.. మంత్రి ఆనం భరోసా**





**ఆత్మకూరు జూన్ 01 (వార్తాప్రభ ప్రతినిధి)** పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్యలు మార్కెటింగ్ ఇబ్బందుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మర్రిపాడు మండలం డీసి పల్లి పొగాకు వేలం కేంద్రాన్ని స్థానిక రైతులతో కలిసి మంత్రి ఆనం సందర్శించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు.పొగాకు రైతులందరూ తమ ఇబ్బందులను మంత్రికి కూలంకషంగా వివరించి గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ పొగాకు సాగులో ఒక సంవత్సరం మంచి దిగుబడి వస్తే మరో సంవత్సరం వరదలు కరువు తెగుళ్లు వాతావరణ మార్పులు వంటి అనేక ప్రతికూల పరిస్థితులుఎదురవుతుంటాయని మంత్రి పేర్కొన్నారు.అలాంటి సందర్భాల్లో రైతులకు ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తోందన్నారు.పొగాకు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాసినట్లు వెల్లడించారు.త్వరలో ఢిల్లీలో జరిగే సమావేశాల్లో పాల్గొని రైతుల సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి వివరించనున్నట్లు చెప్పారు.పొగాకు కొనుగోళ్లలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కంపెనీలను కోరుతామని తెలిపారు.చిన్న వ్యాపారులు కొనుగోలు చేసిన పొగాకును పెద్ద కంపెనీలు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఆ లాభాల్లో రైతులకు కూడా ప్రయోజనం చేకూరేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో అమలు చేసిన క్రాప్ హాలిడే కారణంగా రాష్ట్రంలోని పొగాకు సాగు విస్తీర్ణం తగ్గిపోగా ఇతర రాష్ట్రాలు ఆ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఉత్పత్తిని పెంచుకున్నాయని పేర్కొన్నారు.ఫలితంగా పొగాకు ఉత్పత్తి కోటాల పంపిణీలో రాష్ట్రానికి నష్టం జరిగిందని వివరించారు.ఈ అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.పొగాకు బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు.పొగాకు నిల్వ మార్కెటింగ్ ధరల స్థిరీకరణ అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరఫున అన్ని విధాల కృషి చేసి మంచి ధర కల్పించి రైతులు నష్టపోకుండా ఆదుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొగాకు రైతు సంఘాల ప్రతినిధులు రైతులు వేలం కేంద్ర నిర్వహణ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి లో పింఛన్లు పంపిణీ చేసిన హజరత్తయ్య యాదవ్



**చేజర్ల జూన్ 01 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సలహాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 24 ఎల్ సోమశిల కాలువ అధ్యక్షుడు మరియు గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉడత హజరత్తయ్య పింఛన్ పంపిణీలో పాల్గొని ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు.

## పింఛన్ పంపిణీ మొబైల్ యాప్ లో సాంకేతిక సమస్యలు

**స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఉద్యోగులను అధికారులు ఇబ్బందులకు తప్పని తిప్పలు**

**షేక్ మొహమ్మద్ జాని పాషా**

**ఇబ్రహీంపట్నం, జూన్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో తలత్తున సమస్యలపై గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ జాని పాషా రాష్ట్ర ప్రధానకార్యదర్శి బత్తుల అంకమ్మరావు స్పందిస్తూ రాష్ట్రంలో జూన్ నెలకు సంభందించి యన్ టి ఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ సందర్భంగా సాంకేతిక సమస్యల కారణంగా పింఛన్ మొబైల్ యాప్ సక్రమంగా పనిచేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షల మంది సామాజిక పింఛన్ లబ్దిదారులు మరియు స్వర్ణ గ్రామ,వార్డు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ యాప్‌లో ఏర్పడిన సాంకేతిక లోపాలు ఉద్యోగుల నియంత్రణలో లేని అంశం అయినప్పటికీ, పింఛన్ పంపిణీ అనంతరం ఐ వి ఆర్ యస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించే ప్రక్రియలో ఉద్యోగులపై పరోక్షంగా బాధ్యత మోపే విధంగా వ్యవహరించడం ఆమోదయోగ్యం కాదని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున బాధను వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

## పింఛన్ పంపిణిలో నాగేశ్వర రెడ్డి



**రెడ్డిగూడెం,జూన్ 01(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరాలని ఆకాంక్షించినారు.నాగేశ్వర రెడ్డి, గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత అని నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తెదేపా నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై విచారణకు డిమాండ్..

**మచిలీపట్నంలో వైసీపీ యువజన విభాగం ఛలో కలెక్టరేట్..**



**మచిలీపట్నం జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీ టాకీస్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించిన నాయకులు అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మచిలీపట్నం వైసీపీ ఇన్‌చార్జి పేర్ని కిట్టు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటాలో అర్హతల కంటే ఇతర ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలు కేటాయించారని విమర్శించారు. డీఎస్సీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.వైసీపీ యువజన నాయకుడు సింహాద్రి వికాస్ మాట్లాడుతూ "మెగా డీఎస్సీ కాదు, స్కామ్ డీఎస్సీ" అని విమర్శించారు. సోషల్ స్టడీస్ విభాగంలో ప్రథమ ర్యాంకు సాధించిన అభ్యర్థికి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.డీఎస్సీ నియామకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని నాయకులు కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు.

**మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.సోమవారం ఉదయం మంత్రివర్యులు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలసి మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 20 వ డివిజన్ గిలకలదిండిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొందరు ప్రజలు తమ ప్రాంతంలో అర్హులైన కొంతమందికి పింఛన్లు రాలేదని వారికి పింఛన్లు మంజూరు చేయాలని, కొన్ని పింఛన్లు సరిగా అందడం లేదని మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. దీంతో మంత్రి వెంటనే స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కొన్ని సాంకేతిక కారణాల వలన పింఛన్లు అందకపోయి ఉండవచ్చని ఎవరికైనా రాకపోతే తప్పకుండా పింఛన్లు అందజేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా. ఈరోజు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గంలోని గిలకలదిండిలో పేదల సేవల కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామన్నారు. .ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటవ తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడు కూడా ఇబ్బంది పడకూడదనీ, ప్రతి ఒక్కరికి కూడా ఒక భరోసా, ధైర్యం కల్పించాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. . అందుకోసమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర దగ్గర 64 లక్షల మందికి ఈ పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు వితంతువులకు 4 వేల రూపాయలు,దివ్యాంగులకు 6 వేల రూపాయలు, అదేవిధంగా మరి మూత్రపిండాల వ్యాధి తదితర దీర్ఘ వ్యాధులతో బాధపడే వారికి 10 వేల రూపాయలు, అలాగే పూర్తిగా ఆరోగ్యం బాగాలేక మంచానికే పరిమితమై ఉన్నవారికి 15 వేల రూపాయలు పింఛన్ల రూపంలో అందజేస్తున్నామన్నారు.దేశం మొత్తంలో కూడా ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనేప్రతి సంవత్సరం ఈ పింఛన్ నిమిత్తం 35 వేల కోట్ల రూపాయలు ఇప్పటికి దాదాపు 60 వేల కోట్ల రూపాయలు ఈ పేదరిక సేవలు కార్యక్రమం కింద ఖర్చు పెట్టడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.అలాగే ఈ రోజు ఇక్కడ మచిలీపట్నంలో ఇక్కడ ఉన్న గ్రామీణం పట్టణ ప్రాంతాలతో కలిపి 30 వేల పింఛన్లు అర్హులందరికీ ఇస్తున్నామన్నారు. . అలాగే ఎవరైనా భర్త చనిపోతే తక్షణమే మరుసటి నెలలో వారి భార్యకి పింఛను ఇస్తున్నామన్నారు. ఇక్కడే కొత్త పింఛను కూడాఅందజేస్తున్నామన్నారు. ఇంకా కొత్తగా వితంతువులకి, వృద్ధులకి, వికలాంగులకి పింఛన్లు ఇవ్వాల్సి ఉందన్నారు.ఆర్థిక పరిస్థితులన్నీ కూడా గమనంలోకి తీసుకొని త్వరలోనే మిగిలినవి కూడా అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు . దశల వారీగా అది వితంతువులకు, దివ్యాంగులకు వృద్ధులకు ఎవరికి ముందు పింఛను ఇవ్వాలో రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో నిర్ణయం తీసుకుంటారన్నారుఅలాగే రేషన్ బియ్యం కూడా ప్రతి ఒక్కరికీ 5 కిలోల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే త్వరలో పాఠశాలలు తెరవబోతున్నాం కాబట్టి తల్లికి వందనం పథకం కింద 10,000 కోట్ల రూపాయలు ఈ నెలలో మళ్ళీ తల్లి బ్యాంకు ఖాతాకు జమ చేయబోతున్నామన్నారు. అట్లాగే అన్నదాత సుఖీభవ రైతులకు పెట్టుబడి సాయం,, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని, మరి ముఖ్యంగా ఆడపిల్లలకు భరోసా ఉండే కార్యక్రమం స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గ ఎన్నికల ముందు పేదవారికి ఏ రకమైన హామీలు అయితే ఇచ్చామో ఆ సూపరు సిక్సు పథకాలను కూడా ఖచ్చితంగా అమలు చేస్తూ ఇవాళ ఇంటింటికి ప్రతి నెల మొదటి తేదీనే పింఛను ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో పింఛను సరిగ్గా అందక పేదలు ఇబ్బంది పడేవాళ్ళనీ, నేడు ప్రతి నెల 1వ తేదీనే ప్రతి ఇంటికి వెళ్లి మరి ఉదయాన్నే ఇవ్వాలనేది ఈ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమన్నారు. ప్రభుత్వం పేద వారికి అండగా నిలబడి నిశ్చయంగా సంకల్పంగా ఆదుకుంటూ ఉందన్నారు .అలాగే ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని ఆ విధంగానే. ఆడపిల్లలకు ఉచిత బస్సు ప్రయాణంమే కాకుండా దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు చేసే ప్రభుత్వం కొండపల్లి ప్రభుత్వం. ఈ రోజున ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఈ ప్రభుత్వం వల్ల ఏర్పడినా కూడా ఇవాళ పేదవారికి అండగా నిలబడతాం అనేదాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ఈ రోజునఇచ్చిన హామీలన్నిటిని కూడా అమలు చేస్తూ ఇవాళ పేదవారికి అండగా నిలబడుతున్నటువంటి ఈ ప్రభుత్వానికి, ఎక్కడికి వెళ్ళినా కూడా ప్రజలంతా కూడ అభినందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు చింతా వీర్రాజు 60 సంవత్సరాలు మంచంలో నుండి లేవలేని స్థితిలో ఉన్నారని ప్రస్తుతం ఇస్తున్న 4000 రూపాయలను 15వేల రూపాయలకు పెంచాలని చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వారి సతీమణి మంత్రిని కోరగా వెంటనే మంత్రి స్పందిస్తూ ధైర్యంగా ఉండాలని చెబుతూ అర్జీ పంపించాలని సూచించారు.పక్షవాతం వచ్చి మాట పడిపోయిన తిరుమాని లక్ష్మణస్వామి (62 సంవత్సరాలు ) పింఛను మంజూరు చేయాలని వారి బంధువులు మంత్రిని కోరగా మంత్రి వెంటనే స్పందిస్తూ అతనిని ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని అర్జీ పెట్టుకుంటే పింఛను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మున్సిపల్ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి రాజేంద్రప్రసాద్, వార్డు సచివాలయ కార్యదర్శులు నవీన్, సీతారామయ్య, బలరామకృష్ణ, స్థానిక నాయకులు ఇలియాస్ భాష, సుశీల, మత్స్యకార సంఘాల నాయకులు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## తిరమనతిప్ప లో అంగన్వాడీ గ్రామసభ



**సంగం జూన్ 01(వార్తాప్రభ)** తిరమన తిప్ప గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ విలేజ్ సభ నిర్వహించి ప్రతి చిన్నారి అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు కావాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ సేవల ప్రాముఖ్యతను వివరించారు.గర్భిణులు బాలింతలు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం ఆరోగ్య సేవలు ప్రీ-స్కూల్ విద్య ప్రయోజనాలను అధికారులు వివరించారు. చిన్నారుల సంపూర్ణ వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత తెలిపారు.ప్రతి అర్హ చిన్నారిని అంగన్‌వాడీలో నమోదు చేయాలని సూపర్వైజర్ రమాదేవి గ్రామస్థులకు పిలుపునిచ్చారు. మహిళలు తల్లిదండ్రులు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి బిడ్డ అంగన్‌వాడీలో నమోదు కావాలి ఆరోగ్యవంతమైన విద్యావంతమైన భవిష్యత్తుకు అంగన్‌వాడీనే తొలి మెట్టు" అని ఐసీడీఎస్ అధికారులు పేర్కొన్నారు.

## ప్రతినెల ఒకటన రాష్ట్రంలో పింఛన్ల పండుగ


**డీసీపల్లి లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం**



**ఆత్మకూరు జూన్ 01 (వార్తాప్రభ)** ప్రతి నెలా ఒకటో తేదీ రాష్ట్రంలో పింఛన్ల పండుగగా మారిపోయిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి మంత్రి పంపిణీ చేశారు.పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ రాష్ట్రవ్యాప్తంగా "పింఛన్ల పండుగ"గా మారిందన్నారు.రాష్ట్రంలో మొత్తం 62,47,538 మంది లబ్ధిదారులకు రూ.2,720.67 కోట్ల విలువైన పింఛన్లను జూన్ 1వ తేదీ నాటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.నెల్లూరు జిల్లాలో 2,90,009 మంది లబ్ధిదారులకు రూ.128.30 కోట్లకు పైగా పింఛన్లు అందజేస్తుండగా ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 36,354 మందికి రూ.16.22 కోట్ల విలువైన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.డీసీపల్లి మండలంలో 376 మంది లబ్ధిదారులకు రూ.16.29 లక్షల విలువైన పింఛన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనే భరోసా కల్పించేందుకే ప్రతి నెల ప్రజాప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని మంత్రి తెలిపారు.పింఛన్ల పంపిణీ విధానంపై లబ్ధిదారులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి ఆనంరామనారాయణరెడ్డి అన్నారు.మంత్రి వెంట ఆర్డీవో పావని డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి తహసీల్దారు అనిల్ కుమార్ సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం లో ప్రతి గడపకు పెన్షన్ - ఎంపీ చిన్ని

**"టిడ్కో ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం"**



**విజయవాడ పశ్చిమ జూన్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 34 వ డివిజన్ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో ఎంపీ చిన్ని పాల్గొన్నారు. రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా పెన్షన్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు."పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, మన పెద్దల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న గౌరవానికి ప్రతీక అని ఆయన తెలిపారు.లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్లు అందజేస్తూ వారి జీవితాల్లో భరోసా నింపుతున్నామన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది" అని ఎంపీ పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63 నుంచి 64 లక్షల మంది వరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పొందుతున్నారని, ఇందుకోసం ప్రభుత్వం నెలకు సుమారు రూ.2,700 కోట్లకు పైగా వ్యయం చేస్తోందని తెలిపారు. ఏడాదికి ఈ వ్యయం దాదాపు రూ.33,000 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎటువంటి రాజీ పడకుండా ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా, పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయడానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.273.79 కోట్ల విడుదలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని చెప్పారు.టిడ్కో గృహ సముదాయాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి వంటి సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగపడనున్నాయని వివరించారు. దీంతో వేలాది మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, ఇళ్ల పంపిణీ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు."లివిజయవాడలో ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే నా ధ్యేయం.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది" అని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పంపిణీ, గృహ నిర్మాణ కార్యక్రమాలు రాష్ట్రంలో సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు పేదల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతున్నాయని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమం లోపశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ 34 వ డివిజన్ అధ్యక్షులు అట్లూరి కొండా, క్లస్టర్ ఇంచార్జి కొట్టేటి హనుమంతు రావు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల తన్వి, నాయుకులు అబీబ్, భూషణం శ్రీనివాస్ సుబ్రమణ్యం, మున్నిసా లక్ష్మీ దాసు వెంకటేశ్వరరావు కే అప్పారావు సుబ్బారావు మరియన్న బాబ్జి కాటం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం పట్ల ప్రధాని కి ధన్యవాదాలు**

**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజల తరుపున ప్రధాన మంత్రి నరేంద్ర మోదికి అడ్డురి శ్రీరామ్ సోమవారం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూఈ రోజు నుండిదక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం కేంద్రంగా ప్రారంభమయ్యింది, ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నెరవేరుస్తున్నది. విశాఖలో జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు ద్వారారైల్వే అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడిందన్నారు.దీని ద్వారా కొత్త రైల్వేప్రాజెక్టుల అమలుకు మరింత వేగంగా జరుగుతాయి.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి మరో ముందడుగు పడిందని,నాలుగు దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూసిన కల నేడు సాకారమైంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడం చారిత్రాత్మక ఘట్టం.ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి ,కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# కేంద్ర ప్రభుత్వం ఆర్. టి.ఈ. చట్టంలోని సెక్షన్ 23(2)ను సవరించాలి

● ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి ● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం అమలుకు ముందే చట్టబద్ధంగా నియమితులైన ఉపాధ్యాయులకు అనంతర కాలంలో టెట్ అర్హతను తప్పనిసరి చేయడం న్యాయస మ్మత అంచనాల సూత్రానికి విరుద్ధమని నవ్యాంధ్ర టీచర్స్ అసోసి యేషన్ కుఆపేర్కొంది. దశాబ్దాల బోధనా అనుభవం కలిగిన ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని కేవలం ఒక అర్హత పరీక్ష ఆధారంగా అంచనా వేయడం సముచితం కాదని సంఘం అభిప్రాయపడింది. ఇప్పటికే ప్రభుత్వ సేవల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్‌ను తప్పనిసరి చేయడం వల్ల వారి సేవా భద్రత, వృత్తిపరమైన హక్కులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) ను సవరించి, ఇప్పటికే సేవల్లో ఉన్న ఇన్-సర్వీస్ ఉపాధ్యా యులను టెట్ అర్హత నుండి మినహాయించేలా తగిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎన్.టి.ఏ.రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2)ను ఆధారంగా చేసుకుని ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా టెట్ అర్హత తప్పనిసరి అని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలంటే పార్లమెంట్ ద్వారా తగిన చట్ట సవరణలు చేపట్టడం ఒక్కటే మార్గమని వారు అభిప్రాయపడ్డారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ప్రయోజనాలను పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల అనుభవం, సేవా హక్కులు మరియు విద్యా నాణ్యత మధ్య సమతుల్యత సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎన్.టి. ఏ.-- ఏ.పి. విజ్ఞప్తి చేసింది.

# 50% సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**తిరువూరు,జూన్ 1 (వార్తాప్రభ) :** తిరువూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పి. పద్మ తెలిపారు. రైతులకు జీలుగలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువుల వినియోగించి నేల సారాన్ని పెంచాలని సూచించారు. ఏవో మాట్లాడుతూ పచ్చి రొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు పొలం పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ మరియు ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబర్ తీసుకుని సంబంధిత రైతు సేవా కేంద్రంలో తీసుకోవచ్చన్నారు. ప్రధాన పంట వేసేందుకు ముందుగా పొలంలో పచ్చిరొట్ట సాగుచేసి 50 శాతం పూత దశలో దున్నితే నేల గుల్ల బారడంతో పాటు 10 నుండి 20 శాతం రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చన్నారు. తిరువూరు మండలానికి 550 క్వింటాల జీలుగలు, 200 క్వింటాల పిల్లిపెసర ఏ.పి.సీడ్స్ ద్వారా వచ్చాయని తెలియజేసారు. సబ్సిడీ పోను జీలుగలు కిలో రూ.80(10 కేజీ ల ప్యాకెట్ రూ.800), పిల్లిపెసర కిలో రూ.98(8 కేజీల ప్యాకెట్ రూ.784) కావున కావల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పచ్చి రొట్ట ఎరువుల వాడకం వలన ప్రయోజనాలు: పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు (జీలుగ, జనుము, పిల్లిపెసర వంటివి) పొలంలో పూత దశకు రాగానే కలియదున్నడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం, నత్రజని పెరుగుతాయి. దీని ద్వారా నేల గుల్లబారి, నీటిని నిలుపుకునే సామర్థ్యం మెరుగవుతుంది. రసాయన ఎరువుల ఖర్చు తగ్గి, పంట దిగుబడి పెరుగుతుంది.

**పచ్చిరొట్ట ఎరువుల వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు:** సారవంతమైన నేల: ఈ మొక్కల వేర్లు గాలిలోని నత్రజనిని గ్రహించి నేలలో నిల్వ చేస్తాయి. వీటిని భూమిలో కలియదున్నడం ద్వారా సహజసిద్ధమైన నత్రజని లభిస్తుంది. సేంద్రియ శాతం వృద్ధి: భూమిలో హ్యూమస్ (సేంద్రియ పదార్థం) శాతాన్ని పెంచి, నేల యొక్క భౌతిక, రసాయన మరియు జీవసంబంధమైన గుణాలను మెరుగుపరుస్తుంది.

**నీటి నిల్వ సామర్థ్యం:** నేల గుల్లబారి తేమను ఎక్కువ కాలం నిలుపుకుంటుంది. కలుపు నివారణ: పచ్చిరొట్ట పంటలు పొలంలో వేగంగా పెరగడం వల్ల అవాంఛనీయ కలుపు మొక్కలు మొలకెత్తవు. దిగుబడి పెరుగుదల ఉ ఖర్చు తగ్గింపు: రసాయనిక ఎరువులపై (ముఖ్యంగా యూరియా) ఆధారపడటాన్ని తగ్గించి, పంట దిగుబడులను గణనీయంగా పెంచుతాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు పాల్గొన్నారు

# పంచ్ ప్రభాకర్ కే కేసు పెట్టి పంచి ఇచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులు





**విస్సన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్య ప్రముఖులపై అసభ్యపదలంతో మాట్లాడిన పంచ్ ప్రభాకర్ కు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమాలతో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రముఖులు టీజీ వెంకటేష్ వస్త్రధారణ తోపాటు వ్యక్తిగత హననానికి గురి చేయటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కడపు మోహనరావు వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రాంగణం నుండి పోలీస్ స్టేషన్ లోకి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అను మోలు బాజీ, ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీరాం బాబు, నాగు బండి విశ్వనాథరావు, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుక్కడపు శ్రీను,కంభంపాటి శ్రీనివాస్, గంధం భాస్కరరావు,శ్యామ్, పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ ఎన్ గిరి, కుక్కడపు గణపతి తదితరులు జై వాసవి జై జై వాసవి అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

# ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు అందిచి మాటా నిలబెట్టుకున్న ముఖ్య మంత్రి చంద్రబాబు

– టిడిపి పట్టణాధ్యక్షుడు పంద్రాజు



**గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటాను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి పెన్సన్ దారుడు కృతజ్ఞాతలు తెలపాలని టిడిపి పట్టణాధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య అన్నారు. సోమవారం పట్టణంలో పలు వార్డులు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లులను సాంబయ్య పంపిణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పెన్షన్ నగదు అందుకునేటప్పుడు లబ్ధిదారులు మోములో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు, నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించిన సిఐ హనీష్



**గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపాడులో సోమవారం టూటౌన్ సి.ఐ జె.ఆర్.కె హనీష్ ఆధ్వర్యంలో చైతన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలకు సమాజంలో పెరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. శక్తి యాప్ ఉపయోగాలు, మహిళల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలను ఎలా వినియోగించుకోవాలో వివరించారు. పిల్లల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కల్పిస్తూ, పోక్సో చట్టం కింద జరిగే కేసుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, శక్తి టీమ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఐ.ఐ.టి ఆడ్వాన్స్‌డ్ ఫలితాలలో విశ్వభారతీ విద్యార్థికి ఆలిండియా 2వ ర్యాంక్



**గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** ఐఐటి అడ్వాన్స్‌డ్ – 2026 ఫలితాలలో విశ్వభారతీ పూర్వ విద్యార్థి తోట సాయివినీల్ ఆలిండియా 2వ ర్యాంక్ రావడం అభినందనీయమాని విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. సోమవారం స్థానిక విశ్వభారతీ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో అయన మాట్లాడుతూ ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో 100లోపు 8 జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించి విద్యార్థులు ఆలిండియా ర్యాంక్‌లు సాధించడం గొప్ప విషయమన్నారు. పూర్వ విద్యార్థి కె.విరాజ్ ఆలిండియాలో 63వ ర్యాంక్, డి.జశ్వంత్ 71వ ర్యాంక్, ఆర్.షణ్ముక సాత్విక్ 74వ ర్యాంక్, టి.బాలహాసిని 75వ ర్యాంక్, డి.అశిష్ 86వ ర్యాంక్, బి.వంశీకృష్ణ 89వ ర్యాంక్‌ల సంచలం విజయం సాధించడం జరిగిందన్నారు. ఇంతటి ఘనం సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అయన అభినందించారు.

# పెడనలో అంగన్వాడీ పిలుస్తోంది! రా....



**పెడన,జూన్ 1 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలోని 13వ వార్డులో సోమవారం నాడు అంగన్వాడీ పిలుస్తోంది.. రా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఐసిడిఎస్ బంటుమిల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ ఒకటో తేదీ నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అర్హత కలిగిన పిల్లలను అంగన్వాడీలో చేర్చే కార్యక్రమాన్ని చేపట్టారు. సిడిపిఓ సముద్ర వేణి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ ఐ శ్రీనివాస్ తనిఖీలు

● అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం





**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గన్నవరం ఇంచార్జ్ డీఎస్పీ పాల శ్రీనివాసరావు ,హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లొడ్డాని రమేష్ పర్యవేక్షణలో హనుమాన్ జంక్షన్ ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ చుట్టుపక్కల ప్రాంతాలలో అసాంఘిక,చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘాను తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగా పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ,అసాంఘిక కార్యక్రమాలకు ఆస్కారమున్న అనుమానాస్పద ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ కట్టడి చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగానే చట్టాలు గూర్చి అవగాహనా,పోక్సో యాక్ట్,,ఎన్ డి పి ఎస్ యాక్ట్, ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్లపై వెళ్లే వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేయడంతో పాటు, హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం అతివేగంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు,ప్రాణనష్టాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించి చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా నిర్వహించారు. స్టేషన్ పరిధిలో బ్రీత్ అనలైజర్ల ద్వారా పరీక్షలు జరిపారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసివాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేసిన అత్యాధునిక డ్రగ్/గంజాయి డిటెక్షన్ కిట్లను ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తులకు అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారిని రిహాబిడేషన్ సెంటర్లకు పంపి అలవాట్లు మానుకునే విధంగా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలందరూ ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా దూరంగా ఉండాలని, తమ పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు కర్రసాము సాధన అవసరం: లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చక్రవర్తి పంచకర్ల







**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** ప్రాచీన కళలైనా కర్ర సాము లాంటి విద్యలను చిన్నారులు నేర్చుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చక్రవర్తి పంచకర్ల అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఉ శివశక్తి సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ ప్రెసిడెంట్ పంచకర్ల చక్రవర్తి అధ్యక్షతన నిర్వహించిన హనుమాన్ కర్ర సాము వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభలో చక్రవర్తి మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు శిక్షణా శిబిరం ద్వారా మానసికంగా ఆరోగ్యంగా చురుకుగా ఉండటానికి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.శిక్షణ పొందిన 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.వివిధ బ్యాచ్ లుగా చేసిన కర్ర సాము విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఆసక్తిగల విద్యార్థులు కర్ర సాము నేర్చుకునేందుకు లయన్స్ క్లబ్ ద్వారా అవకాశాలు కల్పిస్తామని త్వరలోనే తరగతులు మొదలయ్యేలా ఏర్పాట్లు చేయనున్నట్లు పంచకర్ల రమేష్ చక్రవర్తి తెలిపారు.విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన గురువు రెడ్డి చిన్న వెంకన్నను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రోడ్ కార్పోరేషన్ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్,శివశక్తి రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ కుమార్,ఎదురువాడ శ్రీనివాసరావు,లయన్ గూడపాటి రత్న శేఖర్,లయన్ కలపాల రంగారావు,లయన్ మత్తి సాంబశివరావు, లయన్ మత్తి రాంబాబు, అక్కినేని శ్రీనివాస ఫణేంద్ర,కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు అక్కినేని రాఘవేంద్రరావు,నందిగం స్వామి,చలసాని వెంకటేశ్వరరావు,కళ్ళేపల్లి నారాయణరావు,,శివశక్తి మండల కార్యదర్శి ఎడవల్లి పాండురంగారావు తదితరులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమం : కడియాల రవితేజ యాదవ్



**చంద్రగిరి,జూన్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ పథకం కింద చంద్రగిరి విజయనగర కాలనీ బూత్ ఇంచార్జ్ కడియాల రవితేజ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రవితేజ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి నివాసాల వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేయడం జరుగుతోందన్నారు. ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. వృద్ధులు, వికలాంగులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి గడప వద్దకే పెన్షన్ అందించడం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని రవితేజ యాదవ్ తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తమకు అందుతున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సేవలో ముందున్న లోకేష్ రాయల్.. తెల్లవారుజామునే పెన్షన్ల అందజేత



**చంద్రగిరి,జూన్ 1 (వార్తాప్రభ) :** చంద్రగిరి పట్టణంలోని రాయల వారి కోట యూనిట్ ఇంచార్జ్ మండలం లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటలకే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ రాయల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు ప్రతి లబ్ధిదారునికి సమయానికి పెన్షన్ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా నిర్ణీత తేదీన పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా వారి వద్దకే పెన్షన్ అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలం సుబ్రమణ్యం ,రాజేంద్ర ,వెంకటరాయలు, కుప్పయ్య ,చిరంజీవి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి ముద్దు... ప్రైవేట్ బడి వద్దు... బంటుమిల్లి ఎంఈఓ...




**కృత్తివెన్ను,జూన్ 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వ బడి ముద్దు -ప్రైవేట్ బడి వద్దు అనే నినాదంతో బంటుమిల్లి మండలం పెద తుమ్మిడి గ్రామంలో సోమవారం నాడు బడి పిలుస్తుంది రా కార్యక్రమం లో ఎంఈఓ 1 ఆదినారాయణ, ఎం ఈ ఓ 2 వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్చండి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు ఎంఈఓ కోరుతున్నారు. గ్రామంలోని విద్యార్థులు ఉన్న ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, పాఠశాలలో ఇచ్చే యూనిఫాం, షూస్, పుస్తకాలు, రుచి శుచికరమైన మధ్యాహ్నం భోజనం,తరగతులు ఆంగ్ల మధ్యమ బోధన, క్రీడల ప్రాధాన్యం వీటన్నిటి గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆరేళ్లు నిండి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న చిన్నారుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ బడులలో చేర్చాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థిని విద్యార్థుల పోస్టర్లను చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదతుమ్మిడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసచార్యులు, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు....

# భగవద్గీత శిక్షణ తరగతులు ముంగిపు



**గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** గాయత్రి సత్సంఘం వారి ఆధ్వర్యంలో గత 40 రోజులుగా నిర్వహించిన భగవద్గీత శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక చిన్న శివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బేతవోలు ప్రణవ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ స్థైర్య చైతన్యానందస్వామి, యోగా మిత్ర శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ నెరసు బోస్ పాల్గొని విద్యార్థులకు భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. మన తలరాతను మార్చే శక్తి భగవద్గీతకు ఉందని, ప్రతి తల్లి తండ్రులు పిల్లలకు తప్పకుండా భగవద్గీత బాల్య దశ నుండే నేర్పించాలన్నారు. అనంతరం పిల్లలచే భగవద్గీత పారాయణం చేయించారు. అనంతరం పిల్లలకు జ్ఞాపిక అందచేశారు. ఈ కార్యక్రమంలో గురువులు వంకమామిడి పద్మావతి, వంకమామిడి సూర్యనారాయణ, బొడ్డపాటి ప్రకాష్, క్రొవ్విడి ప్రసన్న, రమణమూర్తి, ఆలయ అర్చకులు గిరి, తదితరులు, పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారంతో అర్జీలను పరిష్కరించాలి..

●పునరావృత అర్జీలకు జిల్లా అధికారులదే బాధ్యత..


● సమస్యను స్పష్టతతో శాశ్వత పరిష్కారం చూపండి.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సమగ్ర సమాచారంతో, అర్జీదారుడి సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పేజీఆరఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర సమాచారంతో నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిబంధనలను పాటిస్తూ అర్జీదారుడు సంతృప్తే లక్ష్యంగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పునరావృతమయ్యే అర్జీలకు సంబంధిత జిల్లా స్థాయి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీకి సంబంధించి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కారం చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు లోపు అర్జీలను పరిష్కరించాల్సిందేనని, పరిష్కారం సంబంధిత అధికారులు పరిధిలో ఉండి కూడా పెండింగ్ ఉంటే చర్యలు తప్పవన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సి ఉందన్నారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, వారి ఆకాంక్షను నెరవేర్చినప్పుడే అధికారుల పనితీరుకు అద్దంపట్టినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 167 అర్జీలు అందగా.. వీటిలో ఎంఎయూడి -36, రెవెన్యూ- 22, పంచాయతీరాజ్ - 21, పోలీస్ - 16, ఏపిఎస్‌డబ్ల్యుఆరఐఇఎస్ -7, హెల్త్ -7, పౌర సరఫరాలు-6, ఇరిగేషన్ -6, విద్య -5, డిఆర్‌డిఏ -4, టెక్నికల్ ఎడ్యుకేషన్ -3, హౌసింగ్-3, ఆర్‌డబ్ల్యుఎస్ -3, ఏపీఎసఆర్టీసీ-3 డ్వామా-2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ -2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్-2, మహిళా మరియు శిశు సంక్షేమం-2, పశుసంవర్ధక శాఖ -2, సోషల్ వెల్ఫేర్-2, ఏపిసిపిడిసిల్ -2, క్రీడలు, ఆరఅండ్‌బి, ఉద్యానవనం, బ్యాంకు సంబంధిత, విభిన్న ప్రతిభావంతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, సహకార సంఘాలు, ఎండోమెంట్స్,ఎక్సైజ్, కార్మిక శాకలకు సంబంధించి ఒక్కొక్క అర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌వో ఎం లక్ష్మీనరసింహ, డిఆర్‌డిఏ పిడి ఎఎన్‌వి నాంచారరావు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్

● కూటమి ప్రభుత్వం ఒకే రోజు ఫించన్లు పెంపు నిర్ణయం చారిత్రాత్మకం. ● జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ల కింద 2,55,816 మంది లబ్ధిదారులకు రూ 113.29 కోట్లు పంపిణీ. ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



**ఏలూరు/నూజివీడు,జూన్ 1 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం పోలసానిపల్లి గ్రామంలో సోమవారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లును ఇంటింటికి వెళ్ళి కుటుంబ యోగాక్షేమాలను, గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పింఛన్లు సొమ్ము ను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని మంత్రి కొలుసు పార్థసారథి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకే రోజు ఫించన్లు పెంపు నిర్ణయం చారిత్రాత్మకం అని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ల కింద 2,55,816 మంది లబ్ధిదారులకు రూ 113.29 కోట్లు జూన్ మాసమునకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు సమయం పట్టిందని, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు, మంచానికి పరిమితమైన వారికి ఒకే రోజున పెద్ద ఎత్తున ఫించన్లు సొమ్ము పెంచి అందిస్తున్నామని అన్నారు. నిరుపేదలు ముఖంలో చిరునవ్వులు మాకు ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, మంచం మీద ఉన్న వారికి రూ 5 వేలు నుంచి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు వితంతువులు దివ్యాంగులుపై పెట్టలేదు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదవాడి ఇంటి గుమ్మం దగ్గరకు స్వయంగా వెళ్ళి పెన్షన్లు సొమ్మును అందిస్తున్నారని, గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చెయ్యలేదని తెలిపారు. ఈ రోజున కాకినాడ జిల్లాలో తుని నియోజకవర్గం, చామవరంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమం దిశగా మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గం పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యంపిడివో బి.సాంబశివ రావు, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, వివిధ సామాజిక పింఛన్లు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జనంపై మోడీ సర్కార్ ధరల గుదిబండ

● పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గించేందుకు చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదే పదే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అధికంగా పెంచి ప్రజలపై గుదిబండ వేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రంగా విమర్శించారు. ధరలను తగ్గించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల అనంతరం జనంపై ధరల భారం మోపడమే మోడీ సర్కార్ పనిగా పెట్టుకుందన్నారు. మే 1వ తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993లు పెంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరలు మరోసారి పెంచేసిందన్నారు. నేటి నుంచి 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరను మరోసారి ఢిల్లీలో రూ.42 పెంచగా, ఢిల్లీలో ఒక్కో సిలిండర్ ధర రూ. 3,113.5కు చేరింది. ఈ పెంపు కారణంగా హైదరాబాద్‌లో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ.3294కు చేరింది. కోల్‌కతాలో అధికంగా ఒక్కో వాణిజ్య సిలిండర్‌పై రూ.53.50 మేర పెరిగిందనీ,దీంతో కోల్‌కతాలో వాణిజ్య సిలిండర్ ధర రూ.3255కు చేరింది. 5 కేజీల ఫ్రీట్రేడ్ ఎల్పీజీ సిలిండర్లపై రూ.11 చొప్పున పెంచారన్నారు. ఇటీవల పలు రాష్ట్రాలలో వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. ధరలను స్థిరంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉండగా, దాని బదులు భారాన్ని సాధారణ ప్రజలపై మోపుతోంది. కమర్షియల్ గ్యాస్ పెంపు నిర్ణయంతో దేశవ్యాప్తంగా హోటళ్లు, ధాబాలు, హాస్టళ్లు, పిజి వసతులు మరియు చిన్న వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గత 15 రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలను నాలుగుసార్లుగా రూ.8లు పెంచి, ప్రజల నడ్డి విరిచింది. విపరీతంగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలతో రవాణా



ఖర్చులు, నిత్యవసర వస్తువుల ధరలతో సహా పలు వస్తువుల ధరలు పెరిగి జనజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు. డీజిల్ ధరలు పెరిగాయనే కారణంగా ఎపిలో ఆర్‌టిసి బస్సు చార్జీలను పెంచేందుకు ఉద్యుక్తమవుతోంది. గత 12 ఏళ్లుగా భారతదేశ ఆర్థిక పరిస్థితిని దిగజార్చిన మోడీ సర్కార్ పక్కదారులు వెతుకుతూ ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకోవడం దుర్మార్గం. పెట్రో ధరలు విపరీతంగా పెంచాలనే యోచనతోనే ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలంటూ కుంటి సాకులు చెబుతున్న ప్రధాని మోడీ 70 రోజుల వ్యవధిలో 11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో పర్యటించడం ప్రజాధనం వృధా కావడానికి కారణమయ్యారు. నీతులు ఎదుటివారికేగాని తనకు మాత్రం వర్తించవన్న చందంగా మోడీ దేశ ప్రజల నుద్దేశించి పొదుపు మాటలు వల్లెవేయడం హాస్యాస్పదం. 2014 కంటే ప్రస్తుతం క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ పెట్రోల్, డీజిల్ రేట్లు రెట్టింపుకు చేరడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనం. 2020 కోవిడ్ కాలంలో బ్యారెల్ ముడిచమురు ధర అమాంతం రూ.37.63కి మూడో వంతుకు పడిపోయినప్పటికీ మోడీ ప్రభుత్వం మన దేశంలో పెట్రోల్ ఉత్పత్తుల ధరలు ఏమాత్రం తగ్గించకపోగా మరింత పెంచేసింది. 2014 నుండి ఇప్పటివరకు పెట్రోధరలను పెంచి ఆర్జించిన రూ.30 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. మోడీ సర్కార్ పదేపదే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను మరింత పెంచటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాట్లు తెలిపారు. పెట్రో ఉత్పత్తులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తామేమీ తీసిపోమన్నట్లుగా ఎపీ ప్రభుత్వం అధిక పన్నులు, సుంకాలు వడ్డిస్తూ ప్రజల నడ్డి విరుస్తోంది. కేంద్రం పదేపదే పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచుతున్నప్పటికీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నోరు మెదపకుండా చోద్యం చూస్తోందన్నారు.. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌గా చెప్పుకుంటూ జనంపై డబుల్ బాదుడు మోపుతోంది. కేంద్రంలో కీలకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు పెట్రో ఉత్పత్తుల ధరలను తగ్గించేలా కేంద్రంపై ఒత్తిడిపెంచాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్రం పెంచిన వాణిజ్య గ్యాస్, పెట్రో ఉత్పత్తుల ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని; కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు వసూలు చేస్తున్న అదనపు సుంకాలను. టాక్స్‌లను తగ్గించుకోవడం ద్వారా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను,జూన్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిసాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం సోమవారం నాడు బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేట గ్రామంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అద్భుతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి లబ్ధిదారులు ప్రజలు ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి సి చైర్మన్ బొర్రా కాశి, నాగేశ్వరావుపేట టిడిపి గ్రామ అధ్యక్షుడు మారగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.....

## పి జి ఆర్ ఎస్ 30 దరఖాస్తులు


-మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి



**విస్సన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రం పరిధిలో సోమవారం ఆర్డిఓ కుమార్ అధ్యక్షతన జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పలు సమస్యలపై 30 దరఖాస్తులు వచ్చినట్లు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి మీడియా సమావేశంలో తెలియజేశారు.

## పింఛన్లు పెన్షనర్ల జీవితానికి కనీస భరోసా ఇస్తున్నాయి

-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



పెద గుడుమోటులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కోడూరు, జూన్ 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెన్షనర్ల జీవితానికి కనీస భరోసా ఇస్తున్నాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం కోడూరు మండలం లింగారెడ్డిపాలెం పంచాయతీ పెద గుడుమోటులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లు పొందుతున్న వృద్ధులు, వితంతువులు, మంచానికి పరిమితమైన వారు, పక్షవాత బాధితులు, దివ్యాంగులకు పింఛన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం సామాజిక భద్రత పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2024 నుంచే వృద్ధులు, వితంతువులకు రూ.3వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్, కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామం నుంచి కాలువ వరకూ ఉన్న ప్రధాన రహదారులు, దర్గా రోడ్డు, పెద్ద ఎస్సీ కాలనీ రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే వాటి అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ పరిశీలించారు. త్రాగునీటి కొరత రాకుండా పంచాయతీ అధికారులు శ్రద్ధ వహించి తగిన తక్షణ చర్యలు పంచాయతీ ద్వారా చేపట్టాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారానికి అనువైన చర్యలు ప్రభుత్వ సహకారంతో చేపడతామన్నారు. గ్రామ ప్రత్యేక అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, గ్రామ ప్రత్యేక అధికారి, రీ-సర్వే డీటీ ఎన్.పద్మప్రియ, పంచాయతీ కార్యదర్శి లోయ శివ నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎస్. సురేష్ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీదుర్గ, మాజీ ఉప సర్పంచ్ బషీర్ అహ్మద్, సహకార సంఘ అధ్యక్షులు కోట సుబ్బారావు, ఏఎంసీ డైరెక్టర్ బచ్చు ఆదినారాయణ, దాసరి వెంకట కృష్ణారావు, అప్పికట్ల శ్రీరామ్, జరుగు గంగాధర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## పెద్దతుమ్మిడిలో అంగన్వాడి పిలుస్తుంది రా కార్యక్రమం....పాల్గొన్న ఐసిడిఎస్ అధికారులు...



**కృత్తివెన్ను,జూన్ 1 (వార్తాప్రభ) :** మూడేళ్ల నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించడానికి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు ప్రోత్సహించడానికి ప్రభుత్వం అంగన్వాడీ పిలుస్తుంది రా అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈనెల 1వ తారీకు నుంచి 20వ తారీకు వరకు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెదతుమ్మిడి గ్రామంలో సోమవారం నాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లల గృహాలకు ఐసిడిఎస్ అధికారులు వెళ్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు గురించి వివరించారు. ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్య పౌష్టికాహారం పిల్లలకి అవసరమైన వ్యాక్సిన్ వేయించడం వంటి వాటి గురించి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## రైతు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి - రైతు సంఘం డిమాండ్



**విజయనగరం,జూన్ 1 (వార్తాప్రభ) :** రైతు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం సమస్యల పైన కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలేసారని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న విత్తనాల, పనిముట్లు, తో పాటు ప్రధాన కాలువల్లో పూడిక తీయకపోవడం రైతాంగానికి ఖరీఫ్ కు జలాశయాల ద్వారా సాగునీరు విడుదల చేస్తే రైతుకు సక్రమంగా అందుతుందని మార్చి, ఏప్రిల్ లో చేపట్టవలసిన పూడిక తీత పనులు ఇంతవరకు మంజూరు చేయకపోవడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్ధమవుతుందని అన్నారు. రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణమాఫీ, అన్నదాత సుఖీభవ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు పెడతతో రైతాంగం ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. సిపిఐ కార్యవర్గ సభ్యులు పురం అప్పారావు, ఎస్ రంగరాజు. రమణమ్మ, పాపారావు,సిహెచ్ పైడి రామారావు, మారయ్య, రాములు, విద్యార్థి నాయకుడు సుమన్. యువజన విభాగం నాయకులు వెలగాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కి రైతాంగ సమస్యలు వినతిపత్రాన్ని అందజేశారు.

## ఆడారి సురేంద్ర ను భాజపా నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శ



**కిర్లంపూడి,జూన్ 1 (వార్తాప్రభ) :** సీనియర్ జర్నలిస్టు,ది. కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యుడు ఆడారి సురేంద్రను కిర్లంపూడి మండలం భాజపా అధ్యక్షులు శరకణం రాజబాబు పరామర్శించారు. ఆడారి సురేంద్ర ఇటీవల కాలంలో వెన్నుముక సంబంధించిన శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు, విషయం తెలుసుకున్న రాజబాబు సురేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, సురేంద్ర ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల ఓబీసీ అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ సభ్యులు మూర చంటిబాబు,మర్రా చిట్టిబాబు,కొండ్రు సత్యనారాయణ తదితరులు పరామర్శించారు.

# తిరువూరు(లో)అయోమయం..

● పరిపాలనపై ప్రశ్నల వర్షం.... ● ఆర్‌డీఓకు ఫిర్యాదు.... ● సమగ్ర విచారణకు డిమాండ్....

● ఎవరు అసలైన సబ్ రిజిస్టర్...?



**తిరువూరు,జూన్ 1 (వార్తాప్రభ) :** తిరువూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన హై డ్రామా పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో పాత్రికేయులు వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్‌టీఆర్ జిల్లా తిరువూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలో బదిలీ అయిన మాజీ సబ్‌రిజిస్ట్రార్ తిరిగి అదే కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారిక సబ్‌రిజిస్ట్రార్ సీటులో కూర్చొని తాను మళ్లీ పోస్టింగ్ పొందినట్లు ప్రకటించడం వివాదానికి కేంద్రబిందువైంది. అయితే ఇందుకు సంబంధించిన అధికారిక బదిలీ లేదా పోస్టింగ్ ఉత్తర్వులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అప్పటికే మరొక అధికారి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకోవడంతో ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ, ఉత్తర్వుల అమలు విధానం, కార్యాలయ క్రమశిక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఘటన కారణంగా కార్యాలయ ప్రతిష్ఠ దెబ్బతినడమే కాకుండా రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అసలు ఏ అధికారి చట్టబద్ధంగా విధుల్లో ఉన్నారు...? బదిలీ అయిన అధికారి తిరిగి కార్యాలయంలోకి ఎలా ప్రవేశించారు...? అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా లేదా...? అనే అంశాలపై స్పష్టత కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ)కు ఫిర్యాదు అందింది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. అలాగే నిబంధనల ఉల్లంఘన జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టేందుకు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పారదర్శక విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే వసంత



**ఇబ్రహీంపట్నం, జూన్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఐ.ఏ.ఎస్ ని కలిశారు.రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే వసంత పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఇబ్రహీంపట్నం మండలం దాములూరులో రీసర్వేలో జరిగిన తప్పుల గురించి రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో అనేక తప్పులు చోటుచేసుకున్నాయని కలెక్టర్ కు వివరించారు.రైతుల భూములు విస్తీర్ణం తక్కువగా నమోదు అయిందని పేర్కొన్నారు. ఆయా భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేవని నమోదు కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆయా భూములు వ్యవసాయానికి అనుకూలంగానే ఉన్నాయని స్పష్టం చేశారు.గొల్లపూడి శివారులో రైల్వే శాఖ అధికారులు అనుమతులు లేకుండా ప్రైవేటు భూములను మార్కింగ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. నష్టపోతున్న రైతులకు ఆమోదయోగ్యమైన నష్ట పరిహారం చెల్లించాలని కలెక్టర్‌ను కోరారు.నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే వసంత వినతులపై కలెక్టర్ లక్ష్మీశ సానుకూలంగా స్పందించారు.సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పవిత్ర సంగమం వద్ద పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

**స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



**ఇబ్రహీంపట్నం జూన్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద అతి త్వరలో హారతుల కార్యక్రమం తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇక్కడ పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టినట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి ఛైర్మన్ పట్టాభిరామ్ సోమవారం సందర్శించారు. పవిత్ర సంగమం వద్ద నిత్యం హారతులు ఇచ్చే ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తని, ఆ మార్గంలో దెబ్బతిన్న రోడ్డుని, ఆ పరిసరాలను ఆయన పరిశీలించారు. అక్కడ నుంచే ఆయన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ తో కలిసి అక్కడి పరిస్థితులపై ఒక నివేదిక రూపొందిస్తామని కలెక్టర్ ఆయనకు చెప్పారు. మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హిందూ ధర్మంపైన, హిందూ దేవాలయాలపైన దాడులు చేశారని, దేవాలయాలను ధ్వంసం చేశారని, కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీశారని చెప్పారు. ప్రతి రోజూ కృష్ణమ్మకు ఇచ్చే పవిత్ర హారతుల లాంటి కార్యక్రమాలను కూడా నిలిపివేశారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అన్ని మతాలను, అన్ని ధర్మాలను, అందరి మనోభావాలను గౌరవిస్తుందని చెప్పారు. కొండపల్లి కోట, పవిత్ర సంగమం, బటర్ ఫ్లై పార్క్... ప్రాంతాలను కొండపల్లి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయవచ్చని చెప్పారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి వస్తే, ఉదయం నుంచి సాయంత్రం వరకు మంచి వాతావరణంలో గడిపే విధంగా ప్లాన్ చేద్దామని అన్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలోనే మొట్టమొదటిసారిగా నదుల అనుసంధానం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణలో కలిపేవిధంగా భగీరథ ప్రయత్నాన్ని ఆయన విజయవంతంగా పూర్తి చేశారన్నారు.

**కొండపల్లిలో రాష్ట్రంలో మొట్టమొదటి ఫ్రెష్ వేస్ట్ సెంటర్** రాష్ట్రంలో మొట్టమొదటి ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ కొండపల్లిలో ప్రారంభించను న్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేష న్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ చెప్పారు. కొండపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ఫ్రెష్ వేస్ట్ సెంటర్ లో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించడానికి ఇక్కడకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ప్రతి రోజు 45 టన్నుల చెత్త వస్తోందని, దానిని ఏ రోజుకు ఆరోజు క్లియర్ చేసేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ రూ3.65 కోట్ల వ్యయంతో ఒక ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. యంత్రాల ద్వారా తడిచెత్తని, పొడి చెత్తని వేరు చేసి, తడి చెత్తతో పెద్ద ఎత్తున కాంపోస్ట్ తయారు చేస్తారని తెలిపారు. దానిని మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు అందిస్తామని చెప్పారు.మన రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్ గా ఉండబోతు న్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పో రేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జూన్ 1 (వార్తప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని 25వ వార్డు క్రిస్టియన్‌పేటలో అర్హులైన వృద్ధులు, వికలాంగులు మరియు వితంతు మహిళలకు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే , ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వార్డు కౌన్సిలర్ కర్ల జోజి , సచివాలయ కార్యదర్శులు, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్-2026 జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో కాకినాడ 'ఆదిత్య' చారిత్రాత్మక విజయం













**కాకినాడ : జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జేఈఈ అడ్వాన్స్-2026 ఫలితాలలో ఎన్. ఎస్. ఎస్. వైభవ్, ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 90 వ ర్యాంకు, ఆల్ ఇండియా కేటగిరీలో 100 లోపు 9 మంది విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయి ర్యాంకులతో ఆదిత్య అత్యుత్తమ ఫలితాలను సాధించింది. ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మా పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ కి ఈ ఫలితాలు నిలువటద్దం వంటివి అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో మేము సాధించిన ఈ ఫలితాలతో జాతీయ స్థాయిలో ఆదిత్య మరొక్కసారి విజయపతాకం ఎగురవేసిందని అన్నారు. ఈ సందర్భంగా జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,అందుకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. మా మీద విశ్వాసంతో చేర్పించిన తల్లిదండ్రుల ఆశలు సఫలీకృతం చేయగలిగామని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.జేఈఈ అడ్వాన్స్-2026 ఫలితాలలో ఓపెన్ కేటగిరీలలో ఆదిత్య విద్యార్థులు సాధించిన ఆల్ ఇండియా అత్యుత్తమ ర్యాంకులు సాధించారు .ఆలిండియాలో అన్ని కేటగిరీల నుండి 100 లోపు 9 మంది, 500 లోపు 16 మంది, 1000 లోపు 25 మంది, 3000 లోపు 65 మంది, 5000 లోపు 95 మంది ఆదిత్య విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, కో-ఆర్డినేటర్ కె. లక్ష్మీకుమార్, ఐఐటి క్యాంపస్ ప్రిన్సిపాల్ జె. మొయిన, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి. రాఘవరెడ్డి, ఎస్.పి. గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ పి. సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

## పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యంయల్ఏ శ్రీరాం రాజగోపాల్ కి వినతి

**పద్మశాలి కులస్తుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన యంయల్ఏ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**




**జగ్గయ్యపేట జూన్ 1 (వార్తప్రభ)** పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లి లక్ష్మీ కిశోర్, కార్యదర్శి భారత జగన్ ల ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తుల సమస్యలను పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో పద్మశాలి కులస్తులు 2000 గడపలలో నివసిస్తున్నారు.పద్మశాలి కులస్తులు జగ్గయ్యపేట పట్టణంలో శుభ కార్యక్రమాలు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు.కుల వృత్తిని వదులుకొని బట్టల మూట వ్యాపారం,టైలరింగ్,గుమాస్తాలుగా జగ్గయ్యపేట లో మా కులస్తులు పని చేసుకుంటున్నారు.పాత గడ్డ ప్రాంతంలో పద్మశాలి వంశీయులు ఎక్కువగా ఉన్నందున వారి కుల వృత్తికి సంబంధించిన రాట్రాని, మార్కండేయ విగ్రహ ఏర్పాటుకు అవకాశం కల్పించాలి.స్మశాన వాటిక ప్రకృతి విలయ తాండవంతో స్మశానం పాడైపోయి ఇబ్బందులు పడుతున్నారు.పద్మశాలీ కులస్తులను దృష్టిలో ఉంచుకొని ఫంక్షన్ హాలు కి స్థలాన్ని కేటాయించాలని,కుల ధృవీకరణ ఆధారంగా 50 సంవత్సరాలు దాటిన వారికి చేనేత ఫించన్ ఇప్పించగలరని,పాడైన స్మశాన వాటికకు ప్రభుత్వం నుండి బడ్జెట్ ని కేటాయించి పునః నిర్మాణం చేయాలని,పద్మశాలి వంశీయులు రాష్ట్రంలో అధికార పార్టీ వెంబడే ఉన్నందున, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ మంగళగిరిలో పద్మశాలి కులస్తులను ఆదుకుంటున్న విధంగా జగ్గయ్యపేట పట్టణం లో కులస్తులను తమరు ఆదుకొని పై విషయాల పరిష్కరించి న్యాయం చేయాలని కోరాడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) కుల సంఘం వారితో పద్మశాలి కులంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ని,ఇన్ ఛార్జి కమీషనర్ శివ కోటేశ్వరరావు ని కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మేక వెంకటేశ్వర్లు, యేశాల సీతారామమూర్తి, పెనుమల్లి చంద్రమౌళి, గోసిక శ్రీనివాసరావు,చెరుపల్లి నాగరాజు,గజ్జం నాగశివరాం,యం శ్రీనివాసరావు,వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమేసియా ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జూన్ 1 (వార్తప్రభ )** జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో గత 20 రోజులుగా ఐపీఎల్ తరహాలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించిన అమేసియా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం తో ఘనంగా ముగిసింది. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి జట్లు పాల్గొని ప్రేక్షకులను అలరించాయి.టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో లింగగూడెం సూపర్ జెయింట్స్ మరియు వేదాద్రి రాయల్స్ జట్లు తలపడగా, ఉత్కంఠభరితంగా సాగిన పోరులో లింగగూడెం సూపర్ జెయింట్స్ జట్టు విజేతగా నిలిచింది. వేదాద్రి రాయల్స్ జట్టు రన్నరప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. మ్యాచ్‌ను వీక్షించేందుకు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూక్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన మరియు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడలతో పాటు విద్యలోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.గత 20 రోజులుగా విజయవంతంగా టోర్నమెంట్‌ను నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. విజేత జట్ల ఆటగాళ్లను ఘనంగా సత్కరించి వారి క్రీడా ప్రతిభను కొనియాడారు.అమేసియా ప్రీమియర్ లీగ్ విజయవంతంగా ముగియడంతో క్రీడాకారులు, నిర్వాహకులు మరియు క్రీడాభిమానుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

## పేదల పాలిట పెన్నిధి డాక్టర్ కారణి మునుస్వామి యాదవ్ ఇక లేరు



**తిరుపతి, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారణి మునుస్వామి యాదవ్ ఆదివారం ఉదయం కారు ప్రమాదంలో స్వర్గస్తులయ్యారు. కారు వెనుక టైరు పేలడంతో జరిగిన ఈ దుర్ఘటన తిరుపతి వైద్య రంగానికే తీరని లోటు. స్విమ్స్ ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులుగా ఎందరో రోగులకు తన నైపుణ్యంతో వైద్య సేవలు అందించారు. పేదల డాక్టర్ గా 'పిలిస్తే పలికే దైవం'గా, 'మా డాక్టర్' అని ప్రతి ఒక్కరి మన్ననలు పొందారు. డబ్బు లేని వారికి సైతం ఆపన్న హస్తం అందించిన మహానుభావుడు. అలిపిరి బాంబు ఘటన సమయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వైద్య సేవలు అందించి ప్రాణదానం చేశారు. సత్యవేడు, సూళ్లూరుపేట, తిరుపతి ప్రాంత ప్రజలు డాక్టర్ మునుస్వామి మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన ఆత్మీయతను, సహకారాన్ని ఎన్నటికీ మరువలేమని నివాళులు అర్పిస్తున్నారు. వారి లేని లోటు ఎవ్వరూ తీర్చలేనిది. సోమవారము రోజు వారి స్వగ్రామం చిన్న మాంబట్టు లో అంత్యక్రియలు నిర్వహించారు అనేక మంది రాజకీయ నాయకులు రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు, సత్యవీడు ఎమ్మెల్యే ఆదిమూలం, సులూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ జి నరసింహ యాదవ్, మాజీ కేంద్రమంత్రి చింతామోహన్, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి , అఖిల భారత యాదవ మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సోంప్రకాష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మహేశ్వరి యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ నాయకులు బి లక్ష్మయ్య యాదవ్, తిరుమల "సన్నిధి" గొల్ల రమేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు వైయస్ యాదవ్,డి. ఆంజనేయ మూర్తి, టి శేష పాణి, బంక దత్తాత్రేయ, బిజెపి నాయకులు పైకం జై చంద్రారెడ్డి, డా. శివ శంకర్ మరియు స్విమ్స్ వైద్య బృందం, ,ప్రజా నాయకులు, అధికారులు, యాదవ్ సంఘ నాయకులు అత్తులూరు ఆనంద నాయుడు, అశోక సామ్రాట్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని సంతాపం ప్రకటించారు. డాక్టర్ మునుస్వామి యాదవ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు.

## కర్లపాటి ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

**బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మన్నే శ్రీనివాస్**
**ఘనంగా కర్లపాటి జన్మదిన వేడుక**



**జగ్గయ్యపేట జూన్ 1 (వార్తప్రభ)** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మన్నే శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకట శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత 30 సంవత్సరాలుగా కర్లపాటి ట్రస్ట్ ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. పదివేల రూపాయలు విలువైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ట్రస్ట్ సిబ్బంది పారాల రాము, లక్ష్మి ఏర్పాటుచేసిన చిత్రపటాన్ని కర్లపాటికి బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా శ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.నిరుపేద విద్యార్థులకు 5000 రూపాయలను మరియు కృష్ణ వెన్నెల వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు ఒక పూట భోజనానికి వితరణను చెక్కు ద్వారా అందజేశారు.కాగా ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎంపొంగు రాజా, ఆర్టిఐ కన్వీనర్ కంచపోగు నాగేంద్ర , ట్రస్ట్ అడ్వైజర్ రామకృష్ణ , పి రాము, కోటి శ్రేయస్సు ప్రతినిధులు లక్ష్మి ట్రస్ట్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్ టీ ఆర్ భరోసా



**పెనుగంచిప్రోలు, జూన్ 1( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో పేదల సేవలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నలమోలు రాంప్రసాద్ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు బూత్ కన్వీనర్ మహమ్మద్ ఆజాద్ వీఆర్వో శేషగిరి రావు వీఆర్ఏ గుర్రాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "బడిపిలుస్తోంది " చైతన్య విద్యారథం ఇంటింటికి ప్రచారం....



**పెనుగంచిప్రోలు, జూన్ 1( వార్త ప్రభ )** "బడి పిలుస్తోంది" చైతన్య విద్యారథం, ఇంటింటికి ప్రచార రథం ద్వారా సోమవారం పెనుగంచిప్రోలు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చుటకు ఈ రథం ద్వారా ప్రచారం చేయడమైనది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ప్రచార రథం పర్యటించినది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పెనుగంచిప్రోలు నందు ఈ కార్యక్రమానికి ప్రారంభిస్తూ ఎంఈఓ డి రవీందర్ మాట్లాడుతూ ఈ ప్రచార శీ ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన మరియు ప్రచారం కొరకు ఈ రథము ప్రధాన ఉద్దేశ్య ము. గౌరవ జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ ప్రచార రథం మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించినది. ఈ కార్యక్రమంలో నందిగామ డివైఈవో.యు . గురునాథం, ఎంపీడీవో జి. శ్రీను,ఎంఈఓ లు డి. రవీందర్, వెంకయ్య, ప్రధానోపాధ్యాయలు,కె జలజ, ఎన్ .బాబురావు, మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సీఆర్పీలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎస్ఎంసి చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం కు 56 వేలు ఖరీదు చేసే సౌండ్ సిస్టమ్ బహుకరణ

**పెనుగంచిప్రోలు, జూన్ 1( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కుతెలంగాణ, వరంగల్ పట్టణ వాస్తవ్యులు కంచెటి శ్రీనివాసరావు దంపతులు వారి కుమారుడు రాజీవ్ పేరుపై శ్రీ అమ్మవారి దేవస్థానము నకు అవసరమైన రూ. 56,000/- రూపాయలు విలువ గల సౌండ్ సిస్టమ్ ఆలయ కార్యనిర్వహణధికారి బి మహేశ్వర రెడ్డి కి మరియు ఉత్సవ కమిటీ మాజీ ఛైర్మన్ చుంచు రమేష్ బాబు ల సమక్షంలో అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు..

